ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
బుధవారం 16 ఆగస్టు 2017 | 16



- మార్పు కోసం సమష్టిగా పనిచేద్దాం
- సమర యోధుల స్ఫూర్తితో ముందుకు..
- వ్యక్తుల కంటే వ్యవస్థ ఉన్నతమైనది
- కలెక్టర్ ఎస్.సత్యనారాయణ
- ఘనంగా 71వ స్వాతంత్ర్య వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- ఉత్సాహంగా పాల్గొన్న బాలబాలికలు
- ఎన్నిక కోడ్‌తో ప్రజాప్రతినిధులు దూరం

అవినీతి రహిత జిల్లా



విద్యార్థినుల ప్రదర్శనలు

సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతిపైసా అర్హులకు చేరాలి. ఇందుకోసం సమష్టిగా కృషి చేయాలి. అయితే అవినీతి క్యాన్సర్‌లా సమాజంలో ప్రబలుతోంది. దీనివల్ల వ్యక్తిగతంగా, వ్యవస్థపరంగా నష్టపోతున్నాం. అవినీతిని ప్రోత్సహించడం, మౌనంగా భరించడం సామాజిక నేరాలే. మహాత్మాగాంధీ స్ఫూర్తితో కర్నూలును అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి. దీనికోసం ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలి.

కర్నూలులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్

వివరాలు 7లో.. ఫొటోలు 8లో..



నేడు నంద్యాలకు బాలకృష్ణ రాక

7 టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరఫున ప్రచారం

9 గంటలకు వెంకటేశ్వరం నుంచి రోడ్‌షో

ఏర్పాట్లు చేసిన నాయకులు

మీ ఆశీస్సులే కొండంత అండ

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

భూమా బ్రహ్మానందరెడ్డి 6





మచ్చలేని మహానేత

రెండుసార్లు ముఖ్యమంత్రిగా..

నాలుగుసార్లు కేంద్రమంత్రిగా..

నేడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతి

2

చంద్రబాబుది దుష్ట పాలన

నంద్యాల రోడ్‌షోలో జగన్ 6



శిల్పా చక్రపాణిరెడ్డి

రాజీనామా ఆమోదం

ఆ ఎమ్మెల్యేలూ రాజీనామా చేయాలని శిల్పా డిమాండ్

7



మచ్చలేని మహానేత

- నాలుగుసార్లు ఎమ్మెల్యేగా.. ఆరుసార్లు ఎంపీగా
- రెండుసార్లు ముఖ్యమంత్రిగా.. నాలుగుసార్లు కేంద్రమంత్రిగా
- కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నత పదవులు
- నేడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతి



సోనియాతో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి(ఫైల్)

కర్నూలు(రాజ్‌విహార్), కోడుమూరు: దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డికి మచ్చలేని మహానాయకుడనే గుర్తింపు ఉంది. కోట్ల అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే కోట్ల అనే స్థాయిలో పెద్దాయనగా పేరు పొందారు. మారుమూల గ్రామాల్లో పుట్టి ఢిల్లీ వరకు ఎదిగారు. జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పదవులు చేపట్టారు. నిజాయితీకి నిలువెత్తు అద్దంలా గుర్తింపు పొందారు. ప్రజా సమస్యలపై త్వరగా స్పందించి పరిష్కరించే నైజం ఆయనది. ఎంతో మంది పేదలకు చేయూతనిచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించిన సహృదయుడాయన. ఆయన తమ కేబినేట్‌లో పనిచేయడం గర్వంగా ఉందని అప్పట్లో ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ ప్రశంసించారు.

రైతు కుటుంబం నుంచి..

కోడుమూరు మండలం లద్దగిరికి చెందిన కోట్ల పెద్దనాగిరెడ్డి, కోట్ల వెంకటమ్మ దంపతుల కుమారుడిగా ఆగస్టు 16, 1920న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కృష్ణగిరి మండలం అమకతాడులో జన్మించారు. రైతు కుటుంబంలో పుట్టి 1952లో ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగు పెట్టాడు.

విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు:

కోట్ల కర్నూలు మున్సిపల్ ఉన్నత పాఠశాల, కోల్స్ ఉన్నత పాఠశాలల్లో చదివారు. అనంతరం మదనపల్లి బీసెంట్ థియోసోఫికల్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందారు. 1945-47లో చెన్నైలో బీఎల్ పూర్తిచేశారు. ఈ తరుణంలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. నిరాహారదీక్ష చేపట్టిన గాంధీ ఆరోగ్యం క్షీణించినప్పుడు నిరసనలు, ఊరేగింపులు చేసి పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో విద్యార్థి కాంగ్రెస్ నెలకొల్పి ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా సదస్సులు జరిపారు. చదువయ్యాక కొంతకాలం న్యాయవాదిగా పని చేశారు. 1950లో శ్యామలమ్మతో వివాహమైంది. ఈయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

రాజకీయ ప్రస్థానం:

మద్రాసు నుంచి విడిపోయి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక కోట్ల కర్నూలుకు మకాం మార్చారు. 1952లో మొట్టమొదటిసారిగా ఎమ్మిగనూరు అసెంబ్లీ నుంచి పోటీచేసి గెలిచారు. కర్నూలు జడ్పీ చైర్మన్‌గా 1959 నుంచి 1967 వరకు రెండుసార్లు పని చేశారు. 1967 నుంచి 1972 వరకు ఎమ్మెల్యేగా, కాసు బ్రహ్మానందరెడ్డి కేబినేట్‌లో ఆర్థిక, వాణిజ్య పన్నులు, సహకార, భారీ నీటిపారుదల శాఖల మంత్రి పదవి నిర్వహించారు. 1977 కర్నూలు పార్లమెంట్ ఎన్నికల్లో మాచాని సోమప్పపై రెండు లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచారు. 1982 వరకు కేంద్ర రవాణా, షిప్పింగ్, పరిశ్రమలు, కంపెనీ వ్యవహారాల శాఖల మంత్రిగా పని చేశారు. ఏఐసీసీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేశారు. 1980లో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.

ముఖ్యమంత్రిగా:

కోట్ల 1982 సెప్టెంబరు 20న రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. 1983 జనవరి 9 వరకు ఆ పదవిలో ఉన్నారు. 1983 జనవరి 29న కేంద్ర మంత్రిగా తిరిగి ప్రమాణస్వీకారం చేశారు. మళ్లీ 1992 నుంచి 1994 డిసెంబరు 2 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగారు. 1999లో పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయారు. 2001 సెప్టెంబరు 27న దివంగతులయ్యారు.


రెండు హెలిక్యాప్టర్లు పంపారు



1982-83లో కౌతాళం మండలం నదిచాగి దగ్గర వరదలు వచ్చినప్పుడు కేవలం ఫోన్ కాల్‌తోనే ముఖ్యమంత్రిగా స్పందించి భోజన పొట్లాలతో రెండు హెలికాప్టర్లను పంపించారు. ఒకసారి ఆయన బంధం ఏర్పడితే అది చివరి వరకు ఉంటుంది. ఆదోని లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంక్ ఆయన చలువే.

- రాయచోటి రామయ్య, మాజీ ఎమ్మెల్యే

ఆయన ఆదర్శాలే స్ఫూర్తి



ఆయన ఆదర్శాల వల్లే రాజకీయాల్లోకి వచ్చాను. ఆయన జీవితం ద్వారా ఎన్నో విలువలు నేర్చుకున్నా. కేసీ కెనాల్ అభివృద్ధి చేసి వేల ఎకరాలకు సాగు నీరు అందించారు. ఆయన పదవులెన్ని చేపట్టినా ఆర్థికంగా కూడబెట్టుకున్న దాఖలాలు లేవు. మచ్చలేని వ్యక్తిత్వం ఆయనది. అజాత శత్రువుగా నాయకత్వం నెరపారు. రాజీవ్‌గాంధీ, వీపీ సింగ్‌లచే నిజాయితీ గల వ్యక్తిగా ప్రశంసలందుకున్న తెలుగు వాడు.

- బి. చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ

అభివృద్ధిని చూసి ఓటు వేయండి: మంత్రి అఖిల ప్రియ



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రులు

గోస్పాడు: నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు ఆమంచి కృష్ణమోహన్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎస్వీ మోహన్‌రెడ్డిలతో కలిసి జూలేపల్లె, పసురుపాడు గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న టీడీపీకి ఓటు వేస్తారా.. అడ్డు పడుతున్న వైసీపీకి ఓటు వేస్తారా? అని అడుగగా అభివృద్ధికే ఓటు వేస్తామని ప్రజలు స్పందించారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, నంద్యాలలో వైసీపీ ఓటమి భయం కావడంతో సీఎంపై పదేపదే తీవ్ర ఆరోపణలు చేస్తున్నారన్నారు. దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు నాయుడు నెరవేర్చుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ బీవీ రామిరెడ్డి, టీడీపీ నాయకులు శీలం బాస్కర్‌రెడ్డి, పుండరీకాక్షరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

- నా రాజీనామాతో వైసీపీకి నైతిక విలువ పెరిగింది
- మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి



మాట్లాడుతున్న చక్రపాణిరెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీ నుంచి టీడీపీకి మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసి ఆమోదించుకోవాలని వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి సవాల్ విసిరారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ రాజీనామాతో వైసీపీకి విలువ పెరిగిందన్నారు. శిల్పా కుటుంబం విలువలకు కట్టుబడి ఉందన్నారు. మంత్రి భూమా అఖిలప్రియ రాజీనామా చేసి ఓట్లు అడిగితే గౌరవంగా ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలకు తన రాజీనామాతో సరైన సమాధానమని అన్నారు. తన మాటలను కొందరు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారన్నారు.

ఎస్సీలకు పదవులిచ్చిన ఘనత చంద్రబాబుదే

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న పిడతల వెంకటస్వామి

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్రంలోని ఎస్సీలకు ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మిట్నాల ఎస్సీ కాలనీలో టీడీపీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడతల వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల ఓటు బ్యాంక్ ద్వారా 2019లో అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయ పరంపరను కొనసాగిస్తుందని అన్నారు. భూమా నాగిరెడ్డి ఆశయాల మేరకు నంద్యాల నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నంద్యాల సమగ్రాభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుంకులాపరమేశ్వరిని

దర్శించుకున్న సినీ నటి లత

గూడూరు: కె.నాగలాపురం సుంకులాపరమేశ్వరి అమ్మవారిని సినీనటి లత, ఆమె సోదరుడు ఆలయ నిర్మాణదాత రాజ్‌కుమార్ దర్శించుకున్నారు. మంగళవారం శ్రావణమాసం పురస్కరించుకొని వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు లత, రాజ్‌కుమార్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారు అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వర్షాలు కురువాలని వరుణయాగం తలపెట్టి కలశస్థాపన చేశారు. బుధ, గురువారాలు ఈ యాగం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారికి మొక్కు తీర్చుకుంటున్న సినీనటి లత, ఆమె సోదరుడు రాజ్‌కుమార్

వైసీపీని ఓడించడమే దళితుల లక్ష్యం: జూపూడి

నంద్యాల (కల్చరల్): అభివృద్ధికి అడ్డుపడుతున్న వైసీపీని ఓడించడమే దళితుల లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం నంద్యాల టీడీపీ కేంద్ర ఎన్నికల కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మాల, మాదిగలు కలిసి కృషి చేయాలన్నారు. నంద్యాల అభివృద్ధికి టీడీపీ గెలుపే సాక్ష్యంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో దళితులందరూ ఓట్లు వేసి గెలిపించాలన్నారు.



మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

బైక్‌ను ఢీ కొట్టిన బొలెరో

ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల- గుంజలపాడు రహదారిలో బైక్‌ను బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కోవెలకుంట్లకు చెందిన వ్యాపారి పుల్లయ్య, సంజామల మండలం పేరుసోములకు చెందిన అన్నయ్య కోవెలకుంట్లకు బైక్‌పై వస్తుండగా ఎస్సార్బీసీ కాలువ దగ్గర ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో పుల్లయ్య, అన్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు కోవెలకుంట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అన్నయ్య (40) మృతి చెందాడు. మెరుగైన చికిత్స కోసం పుల్లయ్యను నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోవెలకుంట్ల ఎస్‌ఐ మంజునాథ్ కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ విఫలమై

ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి మృతి



సోమవారం ఆస్పత్రిలో ఉన్న కిట్టన్న

బేతంచెర్ల: ప్రేమ విఫలం కావడంతో బేతంచెర్లలో సోమవారం రాత్రి ఆత్మహత్యా యత్నం చేసిన ఓ యువకుడు కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. డోన్ పట్టణం కొండపేటకు చెందిన ఈడిగ రమణయ్య గౌడ్ కొడుకు కిట్టన్న అదే వీధిలోని ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఆమె బేతంచెర్లకు చెందిన మరో వ్యక్తిని పెళ్లాడింది. దీంతో కిట్టన్న బేతంచెర్లకు వచ్చి ఓ హోటల్‌లో పని చేస్తుండేవాడు. ఓ రోజు ప్రేమించిన యువతి వచ్చి 'ఎందుకు బతికావ్? చావుపో..' అని అనడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. బేతంచెర్ల ఎస్‌ఐ జీఎండీ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణ ఓటర్లు ఎటువైపు..?

- అభివృద్ధి అజెండాగా జనంలోకి తెలుగుదేశం
- అవకాశం వస్తే నవరత్నాలిస్తామంటున్న వైసీపీ
- పట్టణ ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యూహాలు
- నంద్యాలలో కాక పుట్టిన ఉప ఎన్నిక ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మంత్రి శిద్ధా రాఘవరావు

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాల పట్టణంలో 1.35 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఏ పార్టీ గెలవాలన్న పట్టణ ఓటర్ల తీర్పే కీలకం. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉప ఎన్నికలో వీరిని ఆకట్టుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మంత్రులు ఇక్కడే తిష్టవేసి వార్డు వార్డులో ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ మూడు రోజుల నుంచి రోడ్‌షో నిర్వహిస్తున్నారు. టీడీపీ అభివృద్ధే అజెండాగా దూసుకుపోతోంది. 2019లో అవకాశమిస్తే నవరత్నాలు ఇస్తానని వైసీపీ ప్రచారం చేస్తోంది. పట్టణ ఓటర్లను ఆకట్టుకునేది ఎవరు..? ఈ ఓటర్ల తీర్పు ఎటువైపు..? అన్నదే చర్చనీయాంశం.

నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2.19 లక్షలు ఉన్నారు. నంద్యాల రూరల్ పరిధిలో 55 వేలు, గోస్పాడు మండల పరిధిలో 29 వేల ఓటర్లు కలిపి 84 వేల ఓటర్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే.. 1.35 లక్షల ఓటర్లు అంటే 62 శాతం పట్టణంలోనే ఉన్నారు. 42 వార్డుల్లో ఉన్న ఈ ఓటర్లు ఇచ్చే తీర్పు ఆయా పార్టీలకు కీలకం కానుంది. గ్రామీణ ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారం చేస్తూనే.. పుర ఓటర్లపై రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి. పట్టణ ఓటర్లు ఇచ్చే తీర్పు పైనే అభ్యర్థుల భవితవ్యం ఆధారపడి ఉంది. ముఖ్యంగా వ్యాపారులు, రోడ్ల పక్కన చిన్న, చిన్న వ్యాపారులు, ఆటో కార్మికులు, మహిళలను ఆకట్టుకునే దిశగా ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు.

అభివృద్ధి అజెండాగా ..

నంద్యాల మున్సిపాలిటీ 1899లో ఆవిర్భవించింది. జనాభాతో పాటు పట్టణ విస్తీర్ణం పెరిగింది. అదే క్రమంలో వివిధ వాహనాల సంఖ్య పెరిగింది. ఆ మేరకు రోడ్ల విస్తరణ జరగకపోగా ఉన్న రోడ్లు కుచించుకుపోయాయి. ఇరుకు రోడ్లతో జనం పడుతున్న అవస్థలు ఎన్నో. రహదారులు విస్తరించాలని దశాబ్దాలుగా జనం కోరుతున్నా ఏ నాయకుడూ పట్టించుకోలేదు. గత తొమ్మిదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ కాలంలో, ఆ తర్వాత వైఎస్సార్ పాలనా కాలంలో కూడా పట్టణ వాసులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూనే వచ్చారు. ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. అలాగే తాగునీరు, సాగునీరు సమస్య ఎప్పటి నుం చో ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వాలుకాని, స్థానికంగా గెలిచిన నాయకులు గాని పరిష్కరించలేదు. భూమా నాగిరెడ్డి మరణంతో ఉప ఎన్నిక అనివార్యం కావడంతో నంద్యాల అభివృద్ధి అనేది అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఏకైక ఎజెండా అయింది. దాని గురించే రెండు పార్టీలు మాట్లాడుతున్నాయి. నోటిఫికేషన్‌కు ముందు సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వీటిని చూసి పట్టణవాసులు ఉప ఎన్నికలో తమకే ఓ టు వేస్తారనే సంపూర్ణ విశ్వాసంతో అధికార పార్టీ ఉన్నది.

అవకాశం వస్తే నవరత్నాలు

ఈ నెల 9వ తేదీ నుంచి వైసీపీ అధినేత జగన్ నంద్యాల నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహిస్తున్నారు. మూడు రోజులుగా పట్టణంలో సాగుతోంది. మూడున్నర ఏళ్ల



ప్రచారంలో మాట్లాడుతున్న జగన్

చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శలు ప్రకటిస్తూ 2018లో తమకు అవకాశం ఇస్తే ఇటీవలి వైసీపీ ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాలు అమలు చేసి పేదవాడి ముఖంలో చిరునవ్వులు చూస్తామని జగన్ అంటున్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో ఇటీవల జరిగిన వైసీపీ ప్లీనరీలో జగన్ తన అభివృద్ధి విధానంలో భాగంగా నవరత్నాలు ప్రకటించారు. గతంలో టీడీపీలో ఉండగా నంద్యాల అభివృద్ధికి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబునాయుడిని రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు అడిగితే పట్టించుకోలేదని, ఇప్పుడు ఉప ఎన్నిక రావడంతో అభివృద్ధి అంటూ హడావిడి చేస్తున్నారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. తనకు అవకాశమిస్తే నంద్యాలను పులివెందులలా మారుస్తానని, నంద్యాల అభివృద్ధి బాధ్యత తానే తీసుకుంటానని, ఈ ఎన్నికల్లో తమ పార్టీనే గెలిపించాలని జగన్ ప్రచారంలో పేర్కొంటున్నారు. టీడీపీ, వైసీపీ రెండు పార్టీలు కూడా అభివృద్ధి మంత్రాన్ని జపిస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకోవడానికి వ్యూహాలు అమలు చేస్తున్నాయి. పుర ఓటర్ల తీర్పు ఎటు ఉంటుందో..? అందరిలోనూ ఇదే చర్చ సాగుతోంది.

ప్రచారంతో ఉద్దండులు

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, ఎంపీలు ఎస్పీవై రెడ్డి, టీజీ వెంకటేష్, రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు నంద్యాలలో తిష్ఠవేసి ఇంటింటి ప్రచారం సాగిస్తున్నారు. సినీనటుడు వేణుమాధవ్, అంబికా కృష్ణ ప్రచారం చేశారు. టీడీపీ అభ్యర్థి భూమాకు మద్దతుగా హిందూపురం ఎమ్మెల్యే, అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రచారానికి రానున్నారు. ఈనెల 19న సీఎం చంద్రబాబు వచ్చే అవకాశం ఉంది. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ అధినేత జగన్ గోస్పాడు, నంద్యాల మండలాల్లో, పట్టణంలోని వార్డుల్లో రోడ్‌షో నిర్వహిస్తున్నారు. కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలతో పాటు రా ష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు చెందిన వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు నంద్యాలలో మకాం వేసి ఒక్కో నాయకుడు ఒక్కో వార్డును ఇన్‌చార్జిగా తీసు కుని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్‌కు మద్దతుగా ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘు వీరారెడ్డి, మాజీ మంత్రి శైలజనాథ్, కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు ఓటర్ల వద్దకు వెళుతు న్నారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

తుగ్గలి: పొలం దున్నుతూ ట్రాక్టర్ గుంతలో పడ్డ ఘటనలో డ్రైవర్ బండారు నాగరాజు (30) మృతి చెందాడు. జీ.ఎర్రగుడికి చెందిన నాగరాజు మంగళవారం ఉదయాన్నే పొలం దున్నడానికి వెళ్లాడు. పొలానికి ఆనుకొని ఉన్న గుంతలో ట్రాక్టర్ అదుపు తప్పి పడింది. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు. నాగరాజుకు భార్య జమున, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జొన్నగిరి ఇన్‌చార్జి ఎస్‌ఐ కేశవ్‌యాదవ్ తెలిపారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

పాములపాడు: మండలంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కంభం శ్రీనివాసులు(40) చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. కృష్ణరావుపేట గ్రామానికి చెందిన కంభం శ్రీనివాసులు ఈ నెల 14న ఆత్మకూరుకు ద్విచక్రవాహనంలో బయలుదేరి తిరుగు ప్రయాణంలో కంబాలపల్లి వద్ద అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయా లయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ కోలుకోలేక మృతిచెందినట్లు ఎస్సై ఎస్సై సుధాకరరెడ్డి తెలిపారు.

తప్పుగా మాట్లాడితే

నన్ను కాల్చి చంపండి

మంత్రి ఆదినారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఆదినారాయణ రెడ్డి

నంద్యాల (కల్చరల్): దళితుల గురించి నేను తప్పుగా మాట్లాడి ఉంటే తనను కాల్చి చంపాలని రాష్ట్ర మార్కెంటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి టీడీపీ కేంద్ర ఎన్నికల కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు శుభ్రంగా ఉండరని, సరిగ్గా చదవకపోయినా సూపరింటెండెంట్లు అవుతారని తాను అన్నట్లు సాక్షి ఛానల్‌లో పదే పదే ప్రసారం అవుతున్న కథనంపై మంత్రి ఆదినారాయణరెడ్డి తీవ్రంగా స్పందించారు. నేను తప్పు చేయను.. జగన్ నాపై కక్ష కట్టి తన చానల్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం అంటే శుభ్రత, మతం అంటే మానవత అని మానవులందరూ ఒక్కటే అనేది తన సిద్ధాంత మని అన్నారు. నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలో తాను కీలక పాత్ర పోషిస్తున్నందున కావాలనే తనను టార్గెట్ చేస్తున్నారన్నారు. నంద్యాలలో జరుగుతున్న పోటీ అభివృద్ధికి, అవరోధానికి మధ్య జరుగుతోందని, ఈ పోటీలో తమ అభ్యర్థి గెలుపు తథ్యమని పేర్కొన్నారు. తన ఆధ్వర్యంలో 18 చోట్ల దళిత కాలనీలలో టీటీడీ నిధులతో దేవాలయాలు కట్టించానన్నారు. గాంధారి వ్యవస్థకు, గాంధీ వ్యవస్థకు మధ్య జరుగుతున్న పోటీలో గాంధేయ వాదాన్ని నమ్ముకున్న తాము విజయం సాధించడం తథ్యమన్నారు.

కిటకిటలాడిన కొత్తూరు ఆలయం

పాణ్యం: కొత్తూరు దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి మంగళవారం కావడంతో దాదాపు 10 వేల మంది భక్తులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. 170 అభిషేకాలు జరిగినట్లు అర్చకులు నారాయణస్వామి తెలిపారు. భక్తుల రద్దీ పెరగడంతో పాణ్యం పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.



స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

ఎమ్మెల్యే బోండా ఉమా ఆధ్వర్యంలో

టీడీపీలో చేరిన 200 మంది వైసీపీ కార్యకర్తలు



బోండా ఉమా సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

నంద్యాల (ఎడ్యుకేషన్): విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో 200 మంది వైసీపీ కార్యకర్తలు మంగళవారం టీడీపీలో చేరారు. 41వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఆ వార్డుకు చెందిన రంగరాజు కులస్థులు హరి, గుజ్జరు గోవిందు, రాఘవేంద్ర, నిరంజన్, వేణుగోపాల్‌రావులతో పాటు 200 మంది వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు టీడీపీని గెలిపిస్తారని పేర్కొన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



16వ వార్డులో ప్రచారం చేస్తున్న భూమా మౌనిక, టీడీపీ డోన్ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్

భారీ మెజార్టీతో గెలిపిస్తే నంద్యాలకు ఉన్నత స్థానం

ఎంపీ టీజీ వెంకటేష్



నంద్యాల (కల్చరల్): నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్రంలోనే నంద్యాలకు ఉన్నతస్థానం కల్పించే విధంగా కృషి చేస్తామని రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 16 లక్షల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా సాఫ్ట్‌వేర్, హాస్పటల్స్, పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకురాగలిగిన అపరచాణక్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. టీడీపీని గెలిపించుకునేందుకు వైశ్యుల్లో ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. వైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని సీఎం గత సంవత్సరమే మాట ఇచ్చారన్నారు. వైశ్యులకు ప్రత్యేకంగా పలు పదవులు కేటాయించిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమన్నారు. గౌరవంగా, సేవాదృక్పథంతో జీవించే ఆర్యవైశ్యులు ఎటువంటి వేధింపులకు గురి కాకుండా చూస్తామన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులందరూ ఓటింగ్‌లో పాల్గొని టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, భవనాశి వాసు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన రఘువీరారెడ్డి పాదయాత్ర

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు మద్దతుగా పీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి ఎన్నికల ప్రచారంలో చేపట్టిన పాదయాత్ర పర్వం మంగళవారంతో ముగిసింది. ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎన్నికల పాదయాత్రను కాంగ్రెస్ నిర్వహించింది. నంద్యాల నియోజకవర్గ పరిధిలో 7 రోజుల పాటు నిర్వహించిన 160 కిలోమీటర్ల పాదయాత్రకు విశేష స్పందన లభించింది.



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

'డబ్బుతో నంద్యాల రాజకీయం గబ్బు పట్టింది'

నంద్యాల (ఎడ్యుకేషన్): డబ్బుతో నంద్యాల ఉప ఎన్నికల రాజకీయం గబ్బు పట్టిందని రాయలసీమ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌పీఎస్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, వైసీపీలు ఉప ఎన్నికల ప్రచారంలో ఒకరిని మించి ఒకరు రూ. కోట్లలో ఖర్చు చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణిలు, వృద్ధులకు కూలీలు ఇస్తూ వార్డుల్లో ప్రచారాలకు ఉపయోగిస్తుండటం సిగ్గుచేటన్నారు. దేశంలో ఏ ఎన్నికలు జరగని విధంగా నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలకు టీడీపీ, వైసీపీల ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు నంద్యాలలో మకాం వేశారని, వీరి కోసం మద్యం, బిర్యాని, డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. స్థానిక అధికారులను తొలగించి కేంద్ర ఎన్నికల అధికారులు, బలగాలను రంగంలోకి దింపాలని డిమాండ్ చేశారు. ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఆర్‌పీఎస్ అభ్యర్థి భవనాశి పుల్లయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి

టీడీపీ ఇంటింటి ప్రచారం

గోస్పాడు: నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని టీడీపీ రాష్ట్ర ప్రచార కార్య నిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఎం.చింతకుంట్లలో సర్పంచ్ గోగులదిన్నె భాగ్యలక్ష్మమ్మ, టీడీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శిల్పా మోహన్ రెడ్డికి ఓటు వేయడం వలన ప్రయోజనం లేదని, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఉగ్రవాదిని తలపిస్తున్న జగన్

స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ లింగారెడ్డి



ప్రసంగిస్తున్న సివిల్ సప్లయ్ చైర్మన్ లింగారెడ్డి

నంద్యాల (కల్చరల్): జగన్ ప్రసంగించే మాటలు చూస్తే ఆయన ఉగ్రవాదిని తలపిస్తున్నారని స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ లింగారెడ్డి టీడీపీ ఎన్నికల కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని నడి రోడ్డుపైన కాలుస్తా, ఉరి తీస్తా, కేశవరెడ్డి బాధితులందరికీ సీఎం చొక్కా, మంత్రి ఆదినారాయణరెడ్డి నిక్కరు విప్పి డబ్బులు ఇప్పిస్తానంటున్నాడని, ఈ మాటలను బట్టి చూస్తే తమ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించడానికి కాకుండా ఓడగొట్టడానికి మాట్లాడుతున్నట్లుందని ఎద్దేవా చేశారు.

'అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం'

నంద్యాల (ఎడ్యుకేషన్): టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు పూర్తిగా అందుతున్నాయని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి అన్నారు. మంగళవారం నంద్యాల మండలం పరిధిలోని గ్రామాల ఎస్సీ కాలనీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడారు.

అభివృద్ధికి అండగా నిలవండి: ఎమ్మెల్యే బుడ్డా

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అండగా నిలవాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అభ్యర్థించారు. మంగళవారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధినే కాంక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆశీర్వదిస్తూ నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే నంద్యాలలో అభివృద్ధి పనులు పెద్దఎత్తున చేపట్టామని, అతి త్వరలోనే నంద్యాలను సుందర నగరంగా ప్రతి ఒక్కరూ చూస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని, ప్రజలు అభివృద్ధి చేసే వారికి అండగా నిలిచి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, గ్రామ నాయకులు జోజిరెడ్డి, అల్లాబకాష్, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

టీడీపీకి ఓటు వేసి గెలిపించండి: సుజల

నంద్యాల (ఎడ్యుకేషన్): ఉప ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని ఎంపీ ఎస్పీవై రెడ్డి కుమార్తె, నంది గ్రూపు సంస్థల డైరెక్టర్ సుజల పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 34వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్న టీడీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీకి పట్టం కట్టాలన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి మహబూబ్ వలి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీకి మద్దతు తెలిపిన మినీ లారీ అసోసియేషన్

ఉప ఎన్నికలో టీడీపీ పార్టీకి నంద్యాల మినీ లారీ అసోసియేషన్ నాయకులు, సభ్యులు మంగళవారం మద్దతు తెలిపారు. నంది గ్రూపు సంస్థల ఎండీ శ్రీధర్‌రెడ్డి సమక్షంలో అసోసియేషన్ నాయకులు సమావేశం నిర్వహించి టీడీపీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు చెప్పారు.



వార్డు పర్యటనలో అభివాదం చేస్తున్న సుజల

'నాయీ బ్రాహ్మణుల మద్దతు టీడీపీకే'

గోస్పాడు: నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన టీడీపీ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గోస్పాడు, జిల్లెల్ల, యాళ్లూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న నాయీ బ్రాహ్మణులకు సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రోత్సాహకాలు కల్పించారని, నంద్యాల ఉప ఎన్నికలో నాయీ బ్రాహ్మణుల మద్దతు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఇవ్వాలని కోరారు.

బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్య



మాట్లాడుతున్న ఆనందసూర్య

బండిఆత్మకూరు: రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య అన్నారు. మంగళవారం ఆయన నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ ఎన్నికల కేంద్ర కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం ఎదుగుదలకు దోహదపడేది బ్రాహ్మణులేనని, అటువంటి బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించి అందులో రూ.214 కోట్లు ఇప్పటికే ఖర్చు చేసినట్లు తెలిపారు. నంద్యాలలో రూ.45 లక్షలతో 217 మంది బ్రాహ్మణులు లబ్ధిపొందారన్నారు. ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధే టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి దోహదపడుతుందని అన్నారు. నంద్యాలలో బ్రాహ్మణులకు 200 ఇళ్లు కేటాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, నంద్యాలలో బ్రాహ్మణులంతా టీడీపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీశర్మ, అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవిచంద్రశర్మ, పీఆర్వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆదరించండి ..అభివృద్ధి చేస్తా: భూమా బ్రహ్మానందరెడ్డి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డి

నంద్యాల రూరల్: తెలుగుదేశం పార్టీని ఆదరించండి.. అభివృద్ధి చేస్తామని నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చాబోలు గ్రామంలో ఆయన ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ప్రచారం సాయంత్రం వరకు సాగింది. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటించి ఇంటింటి ప్రచారం చేశా రు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బాబాయి భూమా నాగిరెడ్డి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటర్లకు సుపరిచితుడేని, ఆయన నంద్యాల అభివృద్ధికి చేసిన కృషి మరే నాయకుడు చేయలేదన్నారు. తన తుది శ్వాస విడిచేంత వరకు నంద్యాల నియోజక వర్గ అభివృద్ధి కోసం పరితపిస్తూ పాటుపడే వారని అన్నారు. భూమా నాగిరెడ్డి ఆశయాలను వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల అభివృద్ధికి కావాల్సినన్ని నిధులను మంజూరు చేస్తూ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నార న్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించే బృహత్తర ప్రణాళికను తయారు చేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడంలో చంద్రబాబు నాయుడికి మరొకరు సాటి రారన్నారు. ఈ నెల 23వ తేదీన జరగనున్న ఉప ఎన్నిక పోలింగ్‌లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నంద్యాల అభివృద్ధికి దోహదపడాలని ఆయన ఓటర్లను కోరారు. అనంతరం బంగి అనంతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు శివలింగం, శివన్న, గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి: భూమన


సమావేశంలో మాట్లాడుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీ నుంచి టీడీపీలోకి మారిన 21 మంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే రాజీనామా చేయించాలని వైసీపీ నేత భూమన కరుణా కర్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాల యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి 6 సంవత్సరాలు ఉన్నప్పటికీ రాజీనామా చేయించి వైసీపీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. వైసీపీ నైతిక విలువలతో కూడుకున్నదని తెలిపారు. కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు చేయలేదన్నారు. టీడీపీ అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం





బండిఆత్మకూరు జ్యోతి స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన, పాణ్యం చర్చి వద్ద క్రైస్తవుల జెండావిష్కరణ, గోస్పాడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

బండిఆతకూరు: 71వ స్వాతంత్ర్య దిన సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విష్ణునారాయణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ జ్ఞాన సూర్యుడు, ఆసుపత్రుల్లో డాక్టర్లు కాంతారావునాయక్, జగన్మోహన్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, హాస్టల్‌లో వార్డెన్ శ్రీధర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగేశ్వర రెడ్డి అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి ప్రవీణ్‌లు జాతీయ పతాకాలు ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. అలాగే జ్యోతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ బలరామిరెడ్డి, రాఘవేంద్ర స్కూల్‌లో వెంకటసుబ్బారెడ్డి, వాణి స్కూల్‌లో దశరథరామిరెడ్డిలు త్రివర్ణ పతాకాలు ఎగుర వేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

పాణ్యంలో

మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పోలీస్ స్టేషన్‌లో సీఐ పార్థసారధిరెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, గ్రామ పంచాయతీ ఈవో సుదర్శన్‌రావు, ఎంఈవో కోటయ్య, ఎంఏవో ఉషారాణి, తహసీల్దార్ అనురాధ, హెచ్‌ఎం తిమ్మారెడ్డి తదితరులు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో..

ఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో పాస్టరేట్ ఏసన్న జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారాయణమ్మ, బాలానాయక్, భాస్కర్‌రావు, దేవరాజు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

గోస్పాడులో..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేష్, తహసీల్దార్ కార్యాలయంలో సుధాకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంగన్న, ఎంఈవో అబ్దుల్ కరీం, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఇష్రత్‌బేగం త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నాయకులను స్మరించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గడివేములలో..

గడివేముల మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతి రెవెన్యూ కార్యాలయంలో, తహసీల్దార్ నాగకళ్యాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయరెడ్డి, గడివేముల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జమాల్‌బాషా, చిందుకూరు ప్రాథమిక పాఠశాలలో చిందుకూరు సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, దుర్వేశి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంగజాల భారతి, భారత్ గ్యాస్ కార్యాలయంలో రవికిరణ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

71 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

గడివేముల మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ రామాంజనేయరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల ఫొటోలు, 71 అడుగుల జాతీయ జెండాతో పాఠశాల నుంచి గడివేముల బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకొని చేసిన విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి.

సేవకు ప్రశంసలు

ఉత్తమ సేవలు చేసినందుకు గడివేముల మండలంలోని డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, గని వీఆర్వో ఎన్వీ మురళి మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రసంశా పత్రాలను అందుకున్నారు. వీరిని గడివేముల తహసీల్దార్ నాగకళ్యాణి, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

వాడవాడలా వేడుకలు

నంద్యాల (ఎడ్యుకేషన్): స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాలలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో, వామపక్ష పార్టీ కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మహానందిలో..

మహానందిలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బరాయుడు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పెద్దయ్యనాయుడు, ఎంపీడీవో నరసింహులు, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూల్, మహానందీశ్వర దేవస్థానం కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.



గడివేముల పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, మహానందిలో జెండావిష్కరణ

ఉప ఎన్నిక యాప్ విడుదల


యాప్ విడుదల చేస్తున్న ఎస్పీ

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ఎదురయ్యే ఆటంకాలు, నేరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా నంద్యాల బై ఎలక్షన్ -2017 యాప్ ఎస్పీ గోపినాథ్‌జెట్టి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకొని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చన్నారు. ఈ యాప్‌లో ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాల సమాచారం, అడ్రస్ లొకేషన్ పొందుపరిచామన్నారు. ఆ ప్రాంతంలో ఏవైనా సమస్యలుంటే, ఆటంకాలు ఏర్పడితే, నేరాలు జరిగితే వెంటనే ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చన్నారు. అప్‌లోడ్ చేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే ప్రతిపోలింగ్ కేంద్రం దగ్గర బాడీవామ్ కెమెరాలతో పోలీసుల పహారా ఉంటుందని, డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ యాప్ గురించి సందేహాలుంటే 9966612718-సందీప్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు షేక్షావలి, వెంకటేశ్, డీఎస్పీ రమణమూర్తి, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి టీడీపీకి పట్టం కట్టాలి'


మాట్లాడుతున్న బ్రహ్మం చౌదరి

నంద్యాల (కల్చరల్): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి నంద్యాల ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వానికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మం చౌదరి అన్నారు. నంద్యాల టీడీపీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ సాంప్రదాయాలకు విరుద్ధంగా నంద్యాలలో తన అభ్యర్థిని పోటీకి నిలబెట్టారని విమర్శించారు. ప్రతి పక్షనేత జగన్‌కు భూమా కుటుంబం ఉసురు తగులుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పలు పరిశ్రమలు స్థాపించి టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జయచంద్ర పాల్గొన్నారు.

చంద్రబాబు దుష్ట పాలనపై తీర్పు చెప్పండి

● నంద్యాల అభివృద్ధి బాధ్యత నాది: జగన్

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాల ఉప ఎన్నిక ఒక ఎమ్మెల్యేను ఎన్నుకోవడానికే కాదు.. చంద్రబాబు దుష్ట పాలనపై మీ ఓటుతో తీర్పు చెప్పినట్లని వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో మంగళవారం బొమ్మలసత్రం, నూనెపల్లె, గాంధీనగర్, మూలసాగరం, పెద్దచర్చి తదితర ప్రాంతాల్లో అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డితో కలిసి జగన్ రోడ్‌షో నిర్వహించారు. మూలసాగరం సర్కిల్‌లో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మీరు ఓ ఎమ్మెల్యేను ఎన్నుకోవడానికి మాత్రమే ఓటు వేయడం లేదనీ, ఇది జగన్ విశ్వసనీయతకు, చంద్రబాబు దుష్టపాలనకు సంబంధించినదని అన్నారు. మూడేళ్ల చంద్రబాబు దోపిడీ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేయాలన్నారు. ఉప ఎన్నికలు రాకపోయి ఉంటే సీఎం, ఆయన కేబినేట్ మొత్తం నంద్యాల రోడ్లపై తిరిగేవారా? అని నిలదీశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మీద నిలబడకపోతే ఆ రాజకీయ నాయకుడి కాలర్ జనం పట్టుకుంటారనే భయం కలగాలని అన్నారు. వైసీపీకి ఓటు వేస్తే నంద్యాల అభివృద్ధి తన బాధ్యత అని పేర్కొన్నారు. ఆయా వార్డుల్లో జగన్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు.

మీ ఆశీస్సులే కొండంత అండ

● అభివృద్ధిని చూసి ఓటు వేయండి
● ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న భూమా బ్రహ్మానందరెడ్డి


ప్రచారం చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): మీ ఆశీస్సులే కొండంత అండ అని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో మంగళవారం మండలంలోని చాబోలు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. బ్రహ్మన్న వస్తున్నాడని గ్రామంలోని పిల్లలు, మహిళలు ఆతృతతో ఎదురు చూశారు. బ్రహ్మానందరెడ్డి గ్రామానికి చేరుకోగానే ప్రజలు పూలవాన కురిపించారు. మహిళలు దండలు వేసి స్వాగం పలికారు. ప్రచారం ఆద్యంతం గ్రామస్థులు భూమా బ్రహ్మానందరెడ్డి వెంట నడిచారు. అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలతో కలిసిపోయి గ్రామ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమానురాగాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆప్యాయత, ఆశీర్వాదం ఉన్నంత వరకు ఏ రాజకీయ దుష్టశక్తులు తననేమీ చేయలేవని అన్నారు. నంద్యాల నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తన ధ్యేయమని చెప్పారు.

28వ వార్డులో:

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పట్టణంలోని 28వ వార్డులో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ కృపాకర్ ఆధ్వర్యంలో అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఇంటింటి ప్రచారంతో ఓటర్లను పలకరిస్తూ వారికి అభివాదం చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత భూమా నాగిరెడ్డి ఆశయాలను, హామీలను సీఎం చంద్రబాబు నెరవేరుస్తున్నారని, ఆ దిశగా పట్టణ రూపురేఖలు త్వరలో మారుతాయని చెప్పారు. నంద్యాలను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే టీడీపీ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిరోధకులను నమ్మవద్దని, కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్ల కోసం వచ్చే శిల్పాకు బుద్ధి చెప్పండని ఓటర్లకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశానికి స్వాతంత్ర్యం

●పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి


మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి

నంద్యాల టౌన్: దేశానికి స్వాతంత్ర్యం కాంగ్రెస్ పార్టీతోనే వచ్చిందని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అలాగే స్వాతంత్ర్యానంతరం నవభారత నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ పాత్ర వహించిందన్నారు. రాష్ట్రంలో ప్రధాన జలాశయం శ్రీశైలం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్, ధవళేశ్వరం ప్రాజెక్టులు కాంగ్రెస్ పాలనలో నిర్మాణమయ్యాయని గుర్తు చేశారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలి:

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 7వ రోజు పాదయాత్ర పట్టణంలో కొనసాగింది. పాదయాత్రలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే అని అన్నారు. తెలుగుగంగ, గాలేరు- నగరి, హంద్రీ-నీవా, ఎస్ఆర్‌బీసీ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పాదయాత్ర శ్రీకృష్ణగుడి, బొగ్గులైన్, గాంధీనగర్, కాంతినగర్‌లలో నిర్వహించారు.

విజిలెన్స్ ఏడీకి క్యాష్ రివార్డు

కర్నూలు: కర్నూలు రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో పనిచేసే ఏడీ వెంకటేశ్వర్లుకు రూ.20 వేల క్యాష్ రివార్డు లభించింది. తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఏడీ వెంకటేశ్వర్లు మంగళవారం ఈ అవార్డు అందుకున్నారు. విజిలెన్స్ ఎస్పీ శివకోటి బాబురావు, సీఐలు జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణాచారి, సిబ్బంది ఆయనను అభినందించారు.

● కర్నూలుకు చెందిన రాజశేఖర్‌రావుకు ఇండియన్ పోలీసు మెడల్ అవార్డు లభించింది. ఈయన ప్రస్తుతం విజయవాడ ఇంటలిజెన్స్ ఎస్పీగా పనిచేస్తున్నారు. మంగళవారం తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు.


సీఎం నుంచి క్యాష్ రివార్డు అందుకుంటున్న విజిలెన్స్ ఏడీ


సీఎం నుంచి ఐపీఎం అందుకుంటున్న కర్నూలు వాసి ఇంటలిజెన్స్ ఎస్పీ రాజశేఖర్‌రావు

చక్రపాణిరెడ్డి రాజీనామా ఆమోదం



- ఆ పదవిలో 100 రోజులే
- అన్న బాటలో నడిచి పదవి, మండలి చైర్మన్ ఆశలు కోల్పోయిన శిల్పా
- ఆ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్

ఆంధ్రజ్యోతి - కర్నూలు: శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి ఇచ్చిన రాజీనామాను మంగళవారం శాసన మండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆమోదించారు. జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో శిల్పా చక్రపాణిరెడ్డి బరిలో దిగారు. వైసీపీ మద్దతులో బరిలో దిగిన గౌరు వెంకటరెడ్డిపై 86 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. మే నెలలో ఆయన శాసన మండలిలో ఎమ్మెల్సీగా పదవి ప్రమాణ స్వీకారం చేసి 100రోజులు గడిచాయి. ఉప ఎన్నికల రూపంలో ఆయనకు పదవీ గండం వచ్చిపడింది. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఆశించిన ఆయన సోదరుడు శిల్పా మోహన్‌రెడ్డి నిరాశతో వైసీపీలో చేరి పోటీకి దిగారు. అన్నకు మద్దతుగా టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరిన చక్రపాణి రెడ్డిని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్.. ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని షరతు పెట్టినట్లు సమా చారం. దీంతో ఈ నెల 3వ తేదీ నంద్యాలలో ఎస్‌పీజీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ రాజీనామా లేఖను జగన్‌కు ఇచ్చారు. అదే రోజు శాసన మండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంకు కూడా పంపించారు. ఆయన ఈ నెల 8న చక్రపాణిరెడ్డికి ఫోన్ చేసి ఇష్ట పూర్వ కంగానే రాజీనామా చేశారా..? ఎవరైనా బలవంతం చేస్తే రాజీనామా చేశారా అని అడిగి తెలుసుకున్నారు. దీనికి శిల్పా ఇష్టపూ ర్వకంగానే రాజీనా మా చేశానని చెప్పారు. దీంతో మం డలి చైర్మన్ దాన్ని ఆమోదించారు.

ఆ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

టీడీపీకి రాజీనామా చేసి, ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశాను. దమ్ముంటే వైసీపీ నుంచి టీడీపీలో వెళ్లిన ఎమ్మెల్మేలు కూడా రాజీనామా చేయాలి. **- శిల్పా చక్రపాణిరెడ్డి**

మండలి చైర్మన్ అయ్యేవారు

రాజీనామా చేయకుండా ఉండి ఉంటే చక్ర పాణిరెడ్డి శాసన మండలి చైర్మన్ అయ్యే వారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటు న్నారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన శిల్పా చక్రపాణిరెడ్డికి ముఖ్యమంత్రి శ్రీశైలం టికెట్ ఇచ్చారు. అక్కడ ఓడిపోవడంతో జిల్లా పార్టీ అధ్యక్షుడిని చేశారు. ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి శాసన మండలికి పంపించారు. మే నెలలో ఆ పదివీ కాలం ముగిసి.. ఎన్నికలు జరిగితే రెండోసారి కూడా ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. మండలి చైర్మన్ చక్రపాణియాదవ్ పదవీ కాలం ముగిసిన వెంటనే ఆ పదివి ఇస్తానని చక్రపాణిరెడ్డికి సీఎం హామీ ఇచ్చి నట్లు అప్పట్లో చెప్పుకున్నారు. శిల్పా మోహ న్‌రెడ్డి వైసీపీలో చేరడంతో అంతా తారు మారు అయిందని విశ్లేషకుల అంచనా.

నేడు ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ



నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించేందుకు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుధ వారం నంద్యాల నియోజకవర్గంలో పర్యటిం చనున్నారు. ఉదయం 9 గంటలకు మండ లంలోని వెంకటేశ్వరపురంలో నిర్వహించే మీటింగ్‌తో బాలకృష్ణ రోడ్‌షో ప్రారంభం అవుతుంది. అక్కడి నుంచి 9.30 గంటలకు బొమ్మలసత్రం, 9.40కి కోవెలకుంట్ల జంక్షన్, 10 గంటలకు రైతు నగరం, 10.20కు కానాల, 10.40కు ఎం. చింతకుంట్ల, 11.10కు జూలేపల్లె కు చేరుకొని ప్రజ లనుద్దేశించి మా ట్లాడతారు. 11.30 గంటలకు పుసులూరు, 11.45కు గోస్పాడుకు చేరుకొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు జిల్లెల్లకు చేరుకొని ప్రసంగించి 1 గంటలకు కానాల పల్లె, 1.30 గంటలకు దీబగుంట్ల, 2.30 గంటలకు అయ్యలూరు మెట్టకు చేరుకొని ప్రసంగి స్తారు. 3 గంటలకు నంద్యాలలోని నూనె పల్లెకు చేరుకొని ప్రసంగిస్తారు. నూనె పల్లెలోని 27, 20, 22, 19, 18, 23 వార్డుల్లో రోడ్‌షో నిర్వహిస్తారు. అలాగే 3.30 గంట లకు రైల్వే స్టేషన్, 3.45కు చామకాల్వ సెంటర్, 4 గంటలకు పద్మావతినగర్ సెంట ర్‌కు చేరుకొని ప్రసంగిస్తారు. అక్కడి నుంచి 4.15 గంటలకు సంజీవనగర్, 5.10 గంటల కు శ్రీనివాస సెంటర్, 6.00 గంటలకు గాంధీ చౌక్, 6.30 గంటలకు నడిగడ్డ, 7.30 గంట లకు ఎన్‌టీఆర్ షాదిఖానాకు చేరుకొని సభలో మాట్లాడతారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

చాబోలులో భూమా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల రూరల్: తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తనను ఆదరిస్తే నంద్యాలను అభివృద్ధి చేస్తానని నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఉప ఎన్నికల ప్రచా రంలో భాగంగా మంగళవారం మండలంలోని చాబోలు గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రచారం ప్రారంభించి సాయంకాలం 5 గంటల వరకు గ్రామంలోని ప్రతి వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నెల 23న జరిగే ఉప ఎన్నికలో సైకిల్ గుర్తు కే ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మెన్ రామిరెడ్డి, మాజీ మేయర్ బంగి అనంతయ్య, గ్రామ నాయకులు శివన్న, భాస్కర్ పాల్గొన్నారు.



చాబోలు గ్రామంలో ప్రచారం చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

'టీడీపీనే దళితులకు అండ'

మంత్రి ఆదినారాయణ రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

గోస్పాడు: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం దళితులకు అండగా నిలబడి వారికి ఆర్థికంగా చేయూతనిస్తోందని మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి తేళ్లపూరి గ్రామంలో దళితుల ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది. ఈ సమా వేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి మారెప్ప హాజరయ్యారు. ముఖ్య అతిథి మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో దళితులు ఏకపక్షం టీడీపీకి మద్దతు పలికి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ దళితులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే సీఎం చంద్రబాబు నాయుడు ప్రోత్సాహ మే అన్నారు. జగన్ మాటలు నమ్మకుండా టీడీపీకి అండగా నిలబడాలని దళితులకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి రహిత జిల్లా

- సమూల మార్పు కోసం సమష్టిగా పనిచేద్దాం
- సమర యోధుల స్ఫూర్తితో ప్రగతి పథంలోకి..
- కలెక్టర్ ఎస్.సత్యనారాయణ
- ఘనంగా 71వ స్వాతంత్ర్య వేడుకలు

కర్నూలు(కల్చరల్): అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పనిచే యాలని కలెక్టర్ సత్యనారాయణ పిలుపుని చ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో 71వ స్వాతం త్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్యనారాయణ జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ మాట్లా డుతూ సమాజంలో వ్యక్తులకంటే వ్యవస్థ చాలా ఉన్నతమైందని, ప్రభావిత శక్తిగలదని అన్నారు. సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్న ప్రతిపైసా నిరుపేదలకు చేర్చడానికి వ్యక్తిగతంగా, వ్యవస్థపరంగా సమష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో నానాటికీ అవినీతి క్యాన్సర్‌లా ప్రబలుతోం దని, దీనివల్ల వ్యక్తిగా, వ్యవస్థగా తెలిసీ తెలి యకుండా నష్టపోతున్నామని అన్నారు. అవినీతిని ప్రోత్సహించడం, అవినీతిని మౌనంగా భరించడం సామాజిక నేరాలేనన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో కర్నూలును అవినీతి రహిత జిల్లాగా మార్పు తీసుకురావడానికి ప్రతిన బూనాలని కోరారు. అప్పుడే మన భారతావనికి నిండు గౌరవాన్ని తెచ్చిపెట్టిన వారమవుతామని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో జిల్లా ప్రత్యేకత

స్వాతంత్ర్యోద్యమంలో ఒక ప్రత్యేకత సంతరించుకుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన తొలితరం సమరయోధుల జీవిత విశేషాలకు ఆయన ప్రస్తావించారు. జిల్లాలో 1901లోనే స్వాతం త్ర్యోద్యమం ప్రారంభమైందని గుర్తు చేశారు. తెర్నేకల్లు గ్రామంలో భూమిశిస్తు విధానానికి వ్యతిరేకంగా రైతులు తిరుగుబాటు చేశార న్నారు. 1838లో కర్నూలును పాలించిన చివరి నవాబు గులాం రసూల్‌ఖాన్ బ్రిటీషు వారిపై వహబీ ఉద్యమం నడిపారని చెప్పా రు. నిజాం సోదరుడు ముబారిజుద్దౌలాతో కలిసి ఈ పోరాటం చేశారని గుర్తు చేశారు. 1846లో ఉయ్యాలవాడలో పాలెగాడు నరసింహారెడ్డి నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటం ఆంధ్రప్రదేశ్ చిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిందని కొనియాడారు. నరసింహారెడ్డి పోరాట గాథను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాట ఫలి తంగా బ్రిటీషు ప్రభుత్వం ఇనాం చట్టంలో అనేక మార్పులు తెచ్చిందన్నారు.

సమరయోధుల స్ఫూర్తితో..

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో స్వాతంత్ర్య పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఆంధ్రా తిలక్‌గా కీర్తి పొందిన గాడిచర్ల హరి సర్వోత్తమరావు, సర్దార్ నాగప్ప, వనం శంకరశర్మ, బియాబానీ, చిదంబరరావు, కాదర్‌బాద్ నర్సింగరావు తదితరులు ఆనాటి సంగ్రామంలో వందేమాతరం అంటూ ముందుకు కదిలా రన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 1921 సెప్టెంబరు 30న కర్నూలు సందర్శించి తుంగభద్ర ఒడ్డున బహిరంగ సభ నిర్వహిం చారన్నారు. అదేరోజున మహాత్ముడు ఆదోని పట్టణాన్ని సందర్శించారని, 1929లోనూ గాంధీజీ అఖిల భారత ఖద్దరు యాత్రలో భాగంగా చాగలమర్రి, శిరివెళ్ల, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, నంద్యాల, పాణ్యం, కొణిదేడు, నాగలాపురం, ప్యాలకుర్తి, కోడుమూరు, దేవనకొండ, పత్తికొండ ప్రాంతాల్లో పర్యటిం చారని చెప్పారు.

అభివృద్ధి పథంలో సాగుదాం

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని, సమున్నత లక్ష్యంతో అన్ని వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధికి, అట్టడుగు వర్గాలను సైతం అభ్యుదయ పథంలో నడిపించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.



స్వాతంత్ర సమరయోదుని భార్యను పరామర్శిస్తున్న కలెక్టర్

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేకంగా నిలిచాయి. దేశభక్తిని, దేశ సమైక్యతను ప్రబోధిస్తూ సమరయోధుల త్యాగనిరతిని స్ఫురణకు తీసుకువస్తూ బాలబాలికల నృత్య రూపకాలు వేటికవే పోటీ పడ్డాయి. తొలుత స్థానిక ఎ.క్యాంపులోని మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి 130 మంది విద్యార్థులు ప్రదర్శించిన దేశ్‌కీ రంగీలా నృత్య రూపకం అలరింపజేసింది. అనంతరం కింగ్‌మార్కెట్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థినులు మనదేశం భారత దేశం ప్రత్యేకంగా నిలిచింది. ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థినులు ప్రదర్శించిన స్కూల్ చలే హమ్ నృత్య ప్రదర్శన ఆకట్టు కుంది. శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన 90 మంది విద్యార్థినీ విద్యార్థుల మనదేశం..భారతదేశం నృత్యం ఉత్సాహంగా సాగింది. చివరగా మాంటిస్సోరి పాఠశాలకు చెందిన 450 మంది విద్యార్థినీవిద్యార్థుల నృత్య రూపకం అసాంతంఅలరించింది. 'మన ఇండియా.. మనదేనురా..' అనే ఈ రూపకం ద్వారా దేశం లోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, నృత్య విధానాలతో విద్యార్థినీ విద్యార్థులు ఆకట్టుకున్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాక



నగరంలోని పరేడ్ మైదానంలో ఎటు చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలు.. ప్రతి ఒక్కరిలోనూ ఉప్పొంగిన దేశభక్తి.. కలెక్టర్ సత్యనారాయణ జెండా వందనం.. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులందర్నీ కట్టిపడేశాయి.



జెండా వందనం చేస్తున్న విద్యార్థులు



జాతీయ పతాకం రంగుల్లో ఆకట్టుకున్న ప్రదర్శన



ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రదర్శన



మాంటిస్సోరి గురుకుల క్యాంపస్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీ బుట్టా రేణుక, ఫొటోలో రాజశేఖర్, గాయని తదితరులు



మంత్రాలయంలో 650 మీటర్ల జెండాతో ర్యాలీ



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ



నగరంలోని ఓ పాఠశాలలో..



జాతీయ జెండాతో బాలిక



సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రదర్శనలు వీక్షిస్తున్న సందర్శకులు



జాతీయ జెండాతో బాలికల ఆనందం



ప్రదర్శనలో బాలికలు





తిరుపతిలో

త్రివర్ణ శోభ





స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.





KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	- 4	-1	+1	-2	+1	-3	+1	- 4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 56
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూ్యరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 203
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో బ్రిటిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలానీ బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం


కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభలు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) బి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

135 మందిని గుర్తించాం: ఎంఈవో

రుద్రవరం: మండలంలోని 20 పంచాయతీల పరిధిలో విద్యార్థి గణన సర్వే నిర్వహించామని, ఈ సర్వేలో 135 మంది బడిబయట విద్యార్థులను గుర్తించామని ఎంఈవో హుసేన్ సాహెబ్ మంగళవారం తెలిపారు. 14 ఏళ్లలోపు పిల్లందరూ పాఠశాలల్లోనే ఉండాలని, పనులు చేయిస్తే యజమానులు, తల్లిదండ్రులు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్షరాస్యత పెంచేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.

జెండాకు వందనం

● ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు ● మహనీయులకు నివాళి


ఉయ్యాలవాడలో..


యర్రగుంట్ల గాయత్రి హైస్కూల్‌లో..


జెండాకు వందనం చేస్తున్న డీఎస్పీ


రుద్రవరంలో పాల్గొన్న విద్యార్థులు


దొర్నిపాడులో..


చాగలమర్రిలో గోల్డ్ మెడల్స్ అందజేత

ఆళ్లగడ్డ: స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. దేశ భవిష్యత్తు విద్యార్థులదేనని డీఎస్పీ చక్రవర్తి అన్నారు. పట్టణంలోని ఏవీఆర్, రవీంద్ర భారతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో సీఐ దస్తగిరి బాబు, పట్టణ ఎస్ఐ చంద్రశేఖరరెడ్డిలు డీఎస్పీ వెంట పాల్గొన్నారు.

పట్టణంలో..

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎండీవో రాముడు, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి నరేష్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ చంద్రబోస్, ఆర్టీసీ డీఎం కిరణ్ కుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ వరప్రసాద్, మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో డీఈ రత్నరాజు, దలాగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యశ్రీనివాసులు, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖరరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో సుజాత, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ జనార్దన్‌శెట్టి, బృందావనం బీఈడీ కళాశాలలో కరస్పాండెంట్ ఈవనగండ్ల శ్రీనివాసులు, వసతి గృహాల్లో శంకరయ్య, సుబ్బారావు, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గోవిందరెడ్డి, కేవీజీ పాఠశాలలో కరస్పాండెంట్ సోమశేఖర్, సురేష్, మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాజీ సైనికులు శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఓబయ్య, ఆది నారాయణరెడ్డిలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. భారతి విద్యామందిరంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు ఎర్రనాగు పద్మనాభుడు, టీఎంసీ వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగుర వేశారు.

చాగలమర్రిలో..

మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం అజరయ్య తెలిపారు. మంగళవారం 2015-16 సంవత్సరంలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దాతలు గోల్డ్‌మెడల్ ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు టిప్పుసుల్తాన్‌కు రూ.2,500 నగదును విశ్రాంత అధ్యాపకుడు పుల్లయ్య, కాశ మహేశ్వర్‌రెడ్డి, తల్లిదండ్రులు, కుమార్తె జ్ఞాపకార్థం బంగారు పతకాలనువిద్యార్థులు టిప్పుసుల్తాన్, జాస్మిన్, అమృత సుకన్యకు ప్రదానం చేశారు.

శిరివెళ్లలో..

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పిరమిడ్‌ల ఆకృతిలో విన్యాసాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

దొర్నిపాడులో..

మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర వీరులను స్మరించుకున్నారు.

రుద్రవరంలో..

మండలంలోని అన్ని గ్రామాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య వేడుకల ఘనంగా నిర్వహించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఉయ్యాలవాడలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కారాలయాల్లో జెండాను ఎగురు వేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

వర్షం కోసం తిరుపతికి పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న పెద్దకొట్టాల వాసులు

చాగలమర్రి: వర్షం కోసం నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామం నుంచి తిరుపతికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు రజక సంఘ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పాదయాత్ర చాగలమర్రి గ్రామానికి చేరుకుంది. వారిని ఆంధ్రజ్యోతి పలుకరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి పాదయాత్ర ప్రారంభించామని, 22వ తేదీనాటికి తిరుపతికి చేరుకొని వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటామని తెలిపారు. పాదయాత్రలో మహిళలు, రైతులు పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

మండలంలోని చాకరాజువేముల గ్రామంలోని గౌరి భోగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త లింగుట్ల నాయుడు ఆధ్వర్యంలో వర్షం కోసం వరుణయాగం నిర్వహించారు. అర్చకులు శేషఫణిశర్మ, ధర్మతేజశర్మ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు సప్త హోమం, పంచాక్షరి, మహాయంత్రం, వరుణయాగం వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామాల్లో వర్షాలు కురిసి పంటలు పచ్చగా కళకళలాడాలని, పంట దిగుబడులు అధికంగా రావాలని యాగం చేపట్టారు. మహిళలు భక్తితో కుంకుమతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్

ఆళ్లగడ్డ: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన తహసీల్దార్ సత్యశ్రీనివాసులు కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 71 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కర్నూలు పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు కలెక్టర్ సత్యనారాయణ ప్రశంసా పత్రాలను అందజేశారు. వారిలో తహసీల్దార్ సత్యశ్రీనివాసులు ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు. సత్యశ్రీనివాసులు ఆళ్లగడ్డ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆరు మాసాల్లోనే ప్రశంసా పత్రం అందుకోవటం పట్ల వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	లై
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి రామ
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	60
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	30
బీన్స్	50
కాకరకాయలు	30
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	60
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	50
చిక్కుడు కాయలు	40
అల్లం	80

'సంపూర్ణ అక్షరాస్యత అందరి బాధ్యత'


క్యాలెండర్లను విడుదల చేస్తున్న అధికారులు

చాగలమర్రి: సంపూర్ణ అక్షరాస్యత అందరి బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో శ్రీలత కోరారు. తన కార్యాలయంలో మంగళవారం ఎన్ఐవోఎస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ 15 సంవత్సరాలు దాటిన వయోజనులకు నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ ఆధ్వర్యంలో ఎన్ఐవోఎస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా అక్షరాస్యులు, చిన్నతనంలో బడి మానేసిన వారు, గతంలో జరిగిన ఎన్ఐవోఎస్ పరీక్షల్లో సి గ్రేడ్ వచ్చిన వారు ఈనెల 20న నిర్వహించే పరీక్షల్లో పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి, ఏపీవో రామసుబ్బయ్య, మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, కార్యదర్శులు, సాక్షర భారత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

'టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి'

చాగలమర్రి: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీసీ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. బీసీ సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. సమావేశంలో బీసీ సంఘ నాయకులు కృష్ణయ్య, రామతీర్థం, సుబ్బరాయుడు, పీరయ్య, చక్రపాణి, పిచ్చయ్య, ధనుంజయుడు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, వాసు, సుబ్రహ్మణ్యం, బాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు: ఎస్ఐ

రుద్రవరం: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హనుమంతయ్య హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పరిమిత వేగంతో వెళ్లాలని ఆదేశించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హనుమంతయ్య హెచ్చరించారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ముగిశాయి. ఈ వేడుకలను ప్రజలు రెండు రోజుల పాటు ఉత్సాహంగా నిర్వహించారు. మొదటి రోజు కృష్ణుడికి పూజలు, రెండో రోజు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



ఆళ్లగడ్డలో..



దొర్నిపాడులో గ్రామోత్సవం

చాగలమర్రిలో..

మండల కేంద్రంలోని శివరామానంద ఆశ్రమంలో మంగళవారం కృష్ణ జయంతి ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కనమ్మ, శివయ్య, విజయభాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, శివరామ్, మహిళలు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

యర్రగుంట్ల గాయత్రీ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్యాలు చేసి అలరించారు. అనంతరం ఉట్టిని కొట్టారు.

దొర్నిపాడులో..

కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం అంకాలమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన కృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు భోజన వసతి కల్పించారు.

ఉయ్యాలవాడలో..

మండలంలోని వేణుగోపాలస్వామి ఆశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణుడికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



యర్రగుంట్లలో చిన్నారుల వేషధారణ



చాగలమర్రిలో పూజలు

ఘనంగా కలశ మహోత్సవం



108 కలశాలతో పూజలు నిర్వహిస్తున్న పండితులు

చాగలమర్రి: పెద్దబోదనం గ్రామ సమీపంలోని అభయాంజేయస్వామి ఆలయ, విగ్రహ, ధ్వజ స్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా మంగళవారం 108 కలశాలతో పూజలు చేశారు. బద్వేలుకు చెందిన వేద పండితుడు శివకుమార్, శ్రీనివాసుశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో మహాగణపతి, స్వస్తివాచనం, నవగ్రహ పూజలు చేశారు. మూలమంత్ర జపం, అంకురారోపణం, అగ్నిప్రతిష్ఠ, జలాధివాసం, దీక్షా హోమ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జయరాముడు, విశ్రాంత ఎంఈవో నర్సిరెడ్డి, బీసీ సంఘ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, కృష్ణయ్యయాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

రుద్రవరం: మండలంలోని స్పెషల్ పాఠశాలలో మంగళవారం ఆళ్లగడ్డ రోటరీక్లబ్ ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు కృష్ణవేణిప్రియ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సేవలందించటమే ధ్యేయమన్నారు. స్పెషల్ పాఠశాలకు చెందిన 75 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు రామసుబ్రహ్మణ్యం, సుజాత, ఎంఈవో హుసేన్ సాహెబ్, ప్రధానోపాధ్యాయుడు యేసుదాసు, ఉపాధ్యాయులు రామసుబ్బమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి: డీఎస్పీ

ఆళ్లగడ్డ: పోలీసు సబ్‌డివిజన్‌లో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ చక్రవర్తి కోరారు. పట్టణంలోని అమ్మవారిశాలలో మంగళవారం గణేష్ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు టీఎంసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు రాత్రి 10 గంటల లోపు కార్యక్రమాలను ముగించాలని, బాణసంచా పేల్చేందుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు, తదితర వాటికి పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రామిరెడ్డి, విద్యుత్ ఏఈ రవికాంత్‌చౌదరి, సీఐ దస్తగిరిబాబు, పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, న్యాయవాది వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ చక్రవర్తి

‘పశు సంపదను పెంచేందుకు కృషి’



గడ్డి మొక్కలు నాటుతున్న కూలీలు

ఉయ్యాలవాడ: పశు సంపదను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకే పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నామని పశువైద్యాధికారి పుల్లయ్య అన్నారు. అల్లూరు గ్రామంలో రైతులు ఏర్పాటు చేస్తున్న పశుగ్రాస క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనే రైతు 4 ఎకరాల్లో పశుగ్రాసం నాటారు. వైద్యుడు మాట్లాడుతూ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల నిర్మాణానికి ఏడాదికి ఎకరాకు రూ.36 వేలు కౌలు, రెండేళ్ల పాటు పెంచితే రూ.76 వేలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన సూచించారు.

‘విద్యాభివృద్ధికి కృషి చేయాలి’



పలక పంపిణీ చేస్తున్న వైద్యుడు

ఆళ్లగడ్డ: విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలని చిన్న పిల్లల ప్రభుత్వ వైద్యుడు ఆంజనేయులు కోరారు. కోటకందుకూరు మోడల్ పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున 150 మందికి పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘మొక్కలతోనే మానవడి మనుగడ’

ఉయ్యాలవాడ: మొక్కలతోనే మానవడి మనుగడ సాధ్యమని కొండుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో 100 మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షిస్తే పాఠశాల ఆవరణ పచ్చదనంతో కళకళలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్ రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకున్న వారిని అరెస్టు చేయండి'

కర్నూలు(కలెక్టరేట్): ఇటీవల ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలోని బాలాంజనేయ, ఈశ్వరస్వాముల దర్శనానికి వెళ్లిన ఎస్సీ కులస్థులను అడ్డుకున్న వారిని అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారం శివాజీ ఎస్పీని ఆదేశించారు. ఆలయ ప్రవేశానికి అందరికీ ప్రవేశం ఉంటుందని, అడ్డుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ధర్మంలోనే దైవ చింతన ఉంది

- నటుడు తనికెళ్ల భరణి


సమావేశంలో మాట్లాడుతున్న తనికెళ్ల భరణి

నంద్యాల టౌన్: ధర్మంలోనే దైవ చింతన ఉందని విలక్షణ నటుడు తనికెళ్ల భరణి అన్నారు.ఆయన మహానందీశ్వరుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి నైతిక విలువలతో కూడిన ధర్మబద్ధ జీవితం కొనసాగించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరితో కలిసి జీవించడంలో మనిషి జీవితానికి అర్థం ఉంటుందన్నారు. మనిషిలో సేవా దృక్పథం ఉండాలన్నారు. మంచి మనసుతో చేసే ప్రతి పనీ దేవుడికి సమర్పించినట్లేనని అన్నారు.

ఎన్నికల ఫలితాలపై సర్వే నిర్వహిస్తే చర్యలు

● రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై ఎవ్వరైనా సర్వే నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండటం వల్ల స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, మీడియా, ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా సర్వే చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి ఎన్నిక ఫలితాల సర్వేలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

● నంద్యాల అభివృద్ధికి మహర్దశ -రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు

నంద్యాల (ఎడ్యుకేషన్): ఆర్యవైశ్యుల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని, ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి సిద్దారాఘవరావు అన్నారు. నంద్యాలలోని అమ్మవారి శాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయన ఎగుర వేశారు. అనంతరం వాసవీ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. గతంలో 12 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ నాయకుల చేతగాని పరిపాలనతో నంద్యాల అభివృద్ధి వెనుకబడి పోయిందని, టీడీపీ హయంలో నంద్యాలకు మహర్దశ పట్టుకుందని చెప్పారు. దేశంలో సంస్కరణలకు ఆద్యుడు కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. దివంగత నేత భూమా నాగిరెడ్డి కలలు గన్న నంద్యాలను టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రచారానికి తాను మంత్రి హోదాలో రాలేదని, కేవలం తెలుగుదేశం పార్టీ విజయానికి పోరాడే కార్యకర్త హోదాలో వచ్చానని స్పష్టం చేశారు. తాను మూడు రోజుల నుంచి నంద్యాలలో పర్యటిస్తున్నానని, ప్రజల మద్దతు టీడీపీకే ఉందని అన్నారు. వైసీపీ నేత జగన్ సంయమనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. దేశ చరిత్రలో, రాష్ట్ర చరిత్రలో ఇటువంటి ప్రతిపక్ష నాయకుడిని ఎప్పుడూ చూడలేదని ఆయన అన్నారు. 4వ వార్డు కోటవీధిలోని వైసీపీ చెందిన 25 కుటుంబాలు మంత్రి సిద్దా రాఘవరావు సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అభికా కృష్ణ, కోతుల సురేష్, చంద్రశేఖర్, గంగిశెట్టి విజయ్‌కుమార్, వినయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

పట్టుదలతోనే విజయం

● అంధుల క్రికెట్ జాతీయ క్రీడాకారుడు ప్రేమ్‌కుమార్


విలేఖర్లతో మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

పత్తికొండ: పట్టుదల, కృషితోనే విజయం సాధ్యమని అంధుల క్రికెట్ జాతీయ క్రీడాకారుడు ప్రేమ్‌కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ప్రశ్న: ప్రస్తుతం ఏ సిరీస్‌లో ఆడుతున్నారు ?

జవాబు: కేరళలో జరిగే సౌత్‌జోన్‌లో మొదట ఆడాలి. ఆ తరువాత 15 దేశాలతో దుబాయ్‌లో జరిగే వన్డే వరల్డ్‌కప్‌లో ఆడాలి.

ప్ర: ప్రపంచకప్ సాధించిన టీంలో సభ్యుడిగా మీ అభిప్రాయం?

జ: జాతీయ స్థాయి క్రికెట్‌లో ఆడడమే కాకుండా ప్రపంచకప్‌ను గెలవడం అన్నది నా జీవితంలో మరువరాని అనుభూతి.

ప్ర: పత్తికొండతో నీ అనుబంధం ఎలాంటిది?

జ: హైస్కూల్ సమయంలో ఇక్కడే హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. ఆ సమయంలో నాతో పాటు చదువుకున్న ఎందరో స్నేహితులు ఇక్కడ ఉండడంతో మొదటి నుంచి ఈ ప్రాంతంతో స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. మా ప్రాంతంలో యువస్పందన యూత్ పేరుతో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై అందులో నేను ఒక సభ్యుడిగా సభ్యత్వం తీసుకున్నా.

ప్ర: అంధుల క్రికెట్ జాతీయ క్రీడాకారుడిగా ఆడేందుకు ఏవైనా అవాంతరాలు ఎదుర్కొన్నారా?

జ: ఏ అంశంలోనైన ఎదిగేటప్పుడు ఎదుగుదలకు సంబంధించి అడ్డంకులు రావడం సహజం. వాటిని అధిగమించి భారత్ జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాను.

ప్ర: సాధారణ క్రికెట్‌లో ఆటగాళ్లకు క్రేజ్ కాని, ఆదాయం కాని అందుల క్రికెట్‌లో అందడం లేదు. మీరు ఎలా స్పందిస్తున్నారు.

జ: సాధారణంగా డీసీసీఐ ఆధ్వర్యంలో భారత్ క్రికెట్ జట్టు ఆడుతుంది. గుర్తింపు పొందిన సంస్థ ఆధ్వర్యంలో ఆ టీం ఆడుతుండంతో సాధారణంగానే స్పాన్సర్స్ కాని, ఆదాయం వనరులు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం నేను సమర్థనంక్యాబీ అన్న సంస్థ తరపున అంధుల క్రికెట్‌ను ఆడుతున్నాను.

ప్ర: మీజీవితంలో మరిచిపోను అనుభూతి ఏమిటి ?

జ: ప్రపంచకప్ గెలిచిన తరువాత ప్రధాన మంత్రి మోదీ మమ్మల్ని ఉద్దేశించి మాట్లాడుతూ 'మీ ప్రాంతాలకు మీరే హీరోలు' అనడం నా జీవితంలో మరిచిపోని అనుభూతి

రైతుల్ని పట్టించుకోనివారికి బుద్ధి చెప్పాలి: సీపీఎం


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

కర్నూలు(సీ.క్యాంప్): రైతుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నంద్యాల ఉప ఎన్నికల ధ్యాసే తప్ప జిల్లాలో తాగునీటి సమస్య పట్టదని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో చంద్రబాబు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శించారు. ఉపాధి కూలీలకు కూలీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు అరకొరగా పండించిన పంటలకు కూడా గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో మద్యం ఏరులైపారుతున్నా జిల్లాలో ప్రజలు మంచి నీటి సమస్యతో బాధపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేశవరెడ్డి పాఠశాల బాధిత కుటుంబాలు డిపాజిట్లు చేసి వీధిపాలైతే వారి కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదన్నారు. సాగు, తాగు కరువు రైతుల సమస్యలపై సీపీఎం ఆగస్టు 16 నుంచి దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో పాద యాత్రలు, జీపు యాత్రలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు రామాంజనేయులు రాధాకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కర్నూలు సినిమా గ్రేడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జత పరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

ఉత్తమ సేవకులకు అవార్డులు

కర్నూలులో 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం ఉత్తమ అధికారులుగా ఎంపికైన వారికి కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ అవార్డులు అందజేశారు.


రామస్వామి


సుబ్బారెడ్డి


ఈశ్వర్


కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకుంటున్న జాఫ్రిన్ (ఒలంపిక్ క్రీడాకారిణి)


ఉమామహేశ్వరమ్మ సుదర్శన్ ఉస్సేన్ సాహెబ్ పార్వతి ఆనంద్ నాయక్ నరసింహులు చంద్రశేఖర్ హరిబాబు తాహెరాసుల్తానా టి.తాతారావు రఘునాథరెడ్డి సత్యనారాయణ చౌదరి హరినాథ్‌రెడ్డి శ్రీరాములు


మల్లికార్జున వేణుగోపాల్‌రెడ్డి చంద్రశేఖర్ యశోద బాయ్ సెల్వం రామాంజనేయులు రామమూర్తి వెంకటనారాయణ షేక్ షిరాజుద్దీన్ రాముడు వెంకటేష్ నాయక్ ధనుంజయరెడ్డి ఉపేంద్ర రవికుమార్


శేషు నీలిమ డా.పాపయ్యగుప్తా రాజా రఘువీర్ వేణుగోపాల్ సుల్తాన్ వెంకట్రాది మురళీధర్ వినోద్ కుమార్ రాజశేఖరరాజు రమణమూర్తి బాబా ఫక్రుద్దీన్ శ్రీనివాసరావు సుప్రజ




హుస్సేన్‌పీరా ప్రసాద్ క్రిష్ణయ్య లక్ష్మయ్య సుబ్రహ్మణ్యం పవన్‌కిషోర్ శివారెడ్డి క్రిష్ణారెడ్డి వేణుగోపాల్ సోమ్లా నాయక్ వెంకటేశ్వరరావు


తిమ్మారెడ్డి పులిశేఖర్ సుబ్బారెడ్డి వినోద్‌కుమార్ జీవన్ సాగర్ మధుసూదన్ శ్రీనివాసరెడ్డి రంగనాయకులు బాబుప్రసాద్ సి.వెంకటేశ్వర్లు కే.మురళీక్రిష్ణ


శ్రీనివాసరెడ్డి శేఖర్‌బాబు డా.ప్రభాకర్‌రెడ్డి డా.ఇందిర డా.మాణిక్యరావు డా.రంగనాథ్ సెలెన్ సునీత సంజీవరెడ్డి శివప్రసాద్ షబ్బీర్‌హుస్సేన్ మల్లికార్జునమూర్తి


శ్రీనివాసరావు భీమలింగేశ్వరప్ప నాగరాజు సునీల్‌కుమార్ వీరభద్రప్ప కిరణ్‌కుమార్ ప్రతాప్‌రెడ్డి క్రిష్ణమూర్తి అబ్దుల్‌ఖాదర్ అహ్మద్ హుస్సేన్ ఆర్‌డీవీ.క్రిష్ణారావు


మల్లికార్జున ప్రసాదరావు మాధవరావు హరిబాబు శ్రీధర్‌రెడ్డి లక్ష్మణ్ రామసుబ్బారావు శివశంకర్‌రెడ్డి క్రిష్ణమోహన్ సులోచనమ్మ కేవి.సుబ్బారావు


శివరామరెడ్డి రామచంద్ర రమేష్‌బాబు వసంతకుమార్ గంగన్న సాంబశివారెడ్డి క్రిష్ణకుమార్ వెంకటేశ్వర్లు రామచంద్రుడు మల్లికార్జున సుహాసిని


జమీర్ ఇర్ఫాన్ రామసుబ్బారెడ్డి వెంకటేశ్వర్లు మహ్మద్‌బేగ్, నాగరాజు కేశన్న ఇర్ఫాన్



'రేపు కరువుపై సీపీఐ బృందం పర్యటన'

కోవెలకుంట్ల: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో మువ్వనెల జెండా రెపరెపలాడింది. జూనియర్ కోర్టులో జడ్జి బాబు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామచంద్రారెడ్డి, సీఐ కార్యాలయంలో సీఐ శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, వ్యవసాయ కమిటీ కార్యాలయంలో సెక్రటరీ కృష్ణనాయక్, సప్తగిరి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి, శ్రీవిద్య ఉన్నత పాఠశాలలో సుబ్బారావు, ఆదర్శ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాస యాదవ్, చిదానంద ఎంపీయూపీ పాఠశాలలో కరస్పాండెంట్ గురుస్వామి, సీవీ రామన్ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ సంత్రెడ్డి, గోటూరు సంజీవరెడ్డి జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ సుబ్బారావు, ఆయా పాఠశాలల, కళాశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లింగన్న ఆధ్వర్యంలో, ఆర్మీకోచింగ్ సెంటర్ లో ఈశ్వర్‌రెడ్డి, ఆధ్వర్యంలో, శ్రీనివాస ఆర్మీ కోచింగ్ సెంటర్‌లో నిర్వాహకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాజీ రోటరీక్లబ్ అధ్యక్షుడు, ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రూ.2 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. గాంధీనగర్‌లోని ఎంపీపీ పాఠశాలలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శివరామకృష్ణ, శిల్పా సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.



విద్యార్థినికి పుస్తకాలు పంపిణీ చేస్తున్న సుబ్రమణ్యం

అవుకులో..



జెండా ఎగురవేస్తున్న చల్లా రామకృష్ణారెడ్డి

అవుకు: మండలంలోని స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని చల్లా భవన్‌లో కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు చల్లా రాజశేఖర రెడ్డి, పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచు రవీంద్రనాథ్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు సంజీవయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటరామిరెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ హేమానళిని విద్యుత్ కార్యాలయంలో ఏఈ భూపాల్ రెడ్డి, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీవాణి, నాగ సుంకమ్మ, ప్రభుత్వ ఐటీఐ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు నరేంద్రనాథ్, సాయిబాబ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కునుకుంట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు భరతమాత, అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ వేషధారణలను ధరించి అలరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నానకుమార్, ఎంఈవో శ్రీధర్‌రావు, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ మహబూబ్ బాషా, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ప్రకాష్ రావు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో :



ఆజాద్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య

కొలిమిగుండ్ల: మండలంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక, జిల్లా పరిషత్, కస్తూర్బా, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. కొలిమిగుండ్ల జడ్పీహెచ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శోభారాణి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఫకూర్‌అహ్మద్, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాబు ఆనంద్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ మనోహర్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగరాజు, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ మాధవీ, పశువైద్య ఆస్పత్రిలో డాక్టర్ రాఘవేంద్ర, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ ముక్తార్ పాషా, కొలిమిగుండ్ల పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి విజయరాజు, సర్పంచు నాగరాజు, ఆజాద్ ఫబ్లిక్ స్కూల్లో హెచ్‌ఎం రమణయ్య, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కరస్పాండెంట్ చంద్రశేఖర్ నాయుడు, మదర్‌ల్యాప్ పాఠశాలలో కరస్పాండెంట్ రామకృష్ణుడు, సరస్వతీ విద్యా మందిరంలో కరస్పాండెంట్ రమణయ్య, రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి, జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

మద్యం, మాంసం విక్రయాలు

బేతంచెర్ల: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం, మాంసం విక్రయించరాదు. ఇందుకు విరుద్ధంగా పట్టణంలో విక్రయాలు జరిగాయి. మంగళవారం పట్టణంలో మద్యం వ్యాపారులు, మాంసం విక్రయదారులు అధిక రేట్లకు విక్రయిస్తున్నా పట్టించుకొనే నాధుడే కరవయ్యాడని ప్రజలు పేర్కొన్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని విమర్శిస్తున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బనగానపల్లె రూరల్: మండలంలోని పలుకూరు లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పలుకూరులో యాదవ సంఘం నాయకుడు ఎల్ల సుబ్బడు ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి పూజలు చేసి ఊరేగించారు. ఊరేగింపు నాగరాజు, మధు, రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. రామేశ్వర స్వామి ఆలయంలో పూజారి భాస్కరయ్య ఆధ్వర్యంలో, నందవరం గ్రామంలో యాదవ అన్నసత్రం అధ్యక్షుడు ఘన మద్దిలేటి యాదవ్ ఆధ్వర్యంలో, బనగానపల్లెలోని మార్కెట్‌యార్డులో చైర్మన్ నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

రంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన పెండేకంటి

సంజామల: సంజామలకు చెందిన వి. రంగయ్య (40) అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశాడు. రంగయ్య గ్రామంలో దోసల వ్యాపారం చేస్తూ అందరికి అభిమానితుడు. రంగయ్య దోస అంటే జిల్లాలోనే ప్రాధాన్యత సంతరించుకుంది. దూర ప్రాంతాల నుంచి గ్రామానికి వచ్చే వారు రంగయ్యను కలిసి ఆయన వేసే దోస తిని వెళ్లేవారు. రంగయ్య మరణ వార్త తెలుసుకున్న పెండేకంటి మృతుని నివాస గృహానికి చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి

డోన్: పట్టణంలోని అమ్మవారిశాలలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు చక్రి ఉట్టి కొట్టే వేడుకలను నిర్వహించారు. పలువురు యువకులు ఉట్టి కొట్టడం ఎంతగానో ఆకట్టుకుంది. అదే విధంగా పలువురు చిన్నారులు ఆలపించిన శ్లోకాలు అందరినీ అలరించాయి.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: లై
శ్రీనివాస : మాయామాల్



ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం





ఘనంగా పంద్రాగస్టు

డోన్: డోన్‌లో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ దేశభక్తిని చాటుకున్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో జడ్జిలు రామాంజనేయులు, సుల్తానా జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ బాబాఫకృద్దీన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునిక్రిష్ణయ్య, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో క్యాథరిన్ జెండా ఎగురవేశారు. పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ కార్యాలయంలో డీఈఈ మల్లికార్జునమూర్తి, మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో డీఈ క్రిష్టన్న, ఎన్జీవో హోమ్‌లో అధ్యక్షుడు క్రిష్ణమోహన్, అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్ర అధికారి మద్దులేటి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో చంద్రకళా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఏడీఏ రాఘవరెడ్డి, ఏవో బాలవర్ధిరాజు జెండా ఎగురవేశారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్ వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. ట్రాన్స్‌కో కార్యాలయంలో డీఈ తిరుపతయ్య జెండాను ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ భాస్కర్ జెండా ఎగురవేశారు. ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఆవరణలో మేనేజర్ యశోధకృష్ణారావు, పెన్షనర్స్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు భానుసింగ్, ఎల్ఐసీ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్‌నాయక్, సబ్‌జైలులో జైలర్ రఫి, రోటరీ భవన్‌లో అధ్యక్షుడు సత్యసేనారెడ్డి, ఆవోపా కార్యాలయంలో ఆవోపా సంఘం అధ్యక్షుడు క్రిష్ణకిషోర్, భారత్ గ్యాస్ కార్యాలయం ఎదుట డాక్టర్ సీతారామయ్య జెండాను ఎగురవేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో..:

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కళావతి, గురుకుల పాఠశాలలో జిల్లా కో-ఆర్డినేటర్ క్రిష్ణమూర్తి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ నాగరవీంద్ర జెండాను ఎగురవేశారు. పాతపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సతీష్‌కుమార్, సంగాల వెంకు, ఎన్. సుబ్రమణ్యం మిత్రబృందం ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8వేలు విలువ చేసే ఎడ్యుకేషన్ మెటీరియల్‌ను అందజేశారు.

ప్రైవేటు పాఠశాలల్లో:

పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒనైరో పాఠశాలలో డైరెక్టర్లు కోట్రికె గాయత్రిదేవి, కోట్రికె ఫణిరాజ్, మురళీకృష్ణగౌడ్, మహేష్‌ఖన్నా, శ్రీసుధ పాఠశాలల్లో వేణుగోపాల్‌రెడ్డి, సుదర్శన్, సుధాకర్‌గుప్తా జెండాను కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రామక్రిష్ణ, శ్రీనివాస విద్యానికేతన్‌లో నాగిరెడ్డి, సిద్ధార్థ విద్యాసంస్థల్లో జి.వి.కృష్ణారెడ్డి, వైష్ణవి డిగ్రీ కళాశాలలో చంద్రకళారెడ్డి, అక్షర స్కూల్‌లో కరస్పాండెంట్ రామక్రిష్ణ, విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ అక్బర్‌పాష, సరస్వతి శిశుమందిర్‌లో నవ్య హాస్పిటల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి **జెండాను ఆవిష్కరించారు.**

వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామాంజనేయులునాయక్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీడీవో అబ్దుల్‌వహీద్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ఖాజావలి, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ సుధాకర్, ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ ఏఎస్‌డబ్ల్యువో నాగభూషణం, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ నాగేశ్వరరెడ్డి, పశు వైద్యశాలలో పశువైద్యాధికారిణి మాధవి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ఇందిరా, కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్పెషలాఫీసర్ జ్యోతి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయకుమారి జెండా ఎగురవేశారు. అదే విధంగా పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

ప్యాపిలి: ప్యాపిలి మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అమృతరాజ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోవింద్ సింగ్, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ రామక్రిష్ణ, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి చెన్నకేశవులు, పోస్టాఫీసులో పోస్ట్‌మాస్టర్ మల్లికార్జునలతోపాటు ఆయా పాఠశాలల్లో హెచ్ఎంలు జెండావిష్కరణ చేశారు. అలాగే సరస్వతి శిశుమందిరం, ప్రియదర్శిని, లక్ష్మిరెడ్డి, శివసాయి, అమరావతి పాఠశాలల్లో కూడా స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్ఐలు తిమ్మయ్య, సురేష్, బి.సి.విజయ్‌కుమార్, నరసింహులు, వీఆర్వో మల్లారెడ్డి, ఏపీఎం లక్ష్మమ్మ, సీసీ శేఖర్, పంచాయతీ కార్యదర్శులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

క్రిష్ణగిరి: మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామసుబ్బయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మురళీమోహనమూర్తి, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి మహేష్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సోమ్లానాయక్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం వెంకటస్వామి, ఉపాధి కార్యాలయంలో ఏపీవో వెంకటరమణ, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో రామ్మోహన్ జెండావిష్కరించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

డోన్: డోన్‌లో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు అవార్డులు లభించాయి. డోన్ డీఎస్పీ బాబాఫకృద్దీన్ స్వాతంత్రం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అదే విధంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కాక దేశస్థాయిలో గుర్తింపు తీసుకున్న డోన్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ యశోధకృష్ణారావుకు ఉత్తమ అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన స్వాతంత్ర వేడుకల్లో అవార్డును అందుకున్నారు. అవార్డులు రావడం పట్ల డీఎస్పీ బాబాఫకృద్దీన్, ఎస్‌బీఐ మేనేజర్‌యశోధకృష్ణారావు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



వేషధారణలో ఒనైరో స్కూల్ విద్యార్థులు



డోన్ కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జిలు



ప్యాపిలి ఎంపీడీవో కార్యాలయంలో



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న డీఎస్పీ బాబాఫకృద్దీన్

'రజకులకు రక్షణ కల్పించాలి'

కర్నూలు(సీ.క్యాంప్): రజకులకు రక్షణ కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురుశేఖర్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కొత్తబస్టాండ్ ముందు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లా చిత్తూరులో రజక కుటుంబాలను గ్రామ పెద్దలు బహిష్కరణ చేయడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శీను, జయమ్మ, శేఖర్‌బాబు, జీవీన్ శేషయ్య, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంతటా.. త్రివర్ణ కాంతులు

● నగరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు


జెండా వందనం చేస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు


జిల్లా గో సంరక్షణ శాలలో..


జిల్లా కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి అనుపమ

కర్నూలు/(లీగల్/కార్పొరేషన్/న్యూసిటీ): జిల్లా ప్రధాన న్యాయమూర్తి అనుపమా చక్రవర్తి జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి రఘురామ్, సీనియర్ సివిల్ జడ్జిలు శివకుమార్, గాయత్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జిలు మోజెస్, బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.చాంద్ బాషా, ప్రధాన కార్యదర్శి సీవీ శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు నాగలక్ష్మీరెడ్డి, సలాం, వెంకోబ టరావు, కోటీశ్వరరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

● జిల్లా వినియోదారుల ఫోరంలో ఫోరం ప్రెసిడెంట్ నజీరున్నిసా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు శర్మ, సిరస్తదార్ వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది శివసుదర్శన్ పాల్గొన్నారు.

● ప్రసూన న్యాయ కళాశాలలో ప్రిన్సిపాల్ శివాజీరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వెంకటసుబ్బయ్య, మెహిదీఖాన్, రాజేంద్రప్రసాద్, లా విద్యార్థులు పాల్గొన్నారు.

●స్వాతంత్ర్య సాధనకై పోరాడిన మహనీయుల త్యాగాలు స్మరించుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి కోరారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మంగళవారం జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శివరామిరెడ్డి, ఎంఈలు రాజశేఖర్, రమనమూర్తి, కార్యాలయ మేనేజర్ చిన్నరాయుడు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న కమాండెంట్


రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ కర్నూలు ఆధ్వర్యంలో..

● జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా రిజిస్ట్రార్ నీలకంఠం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్లు రమణారావు, మహబూబ్‌బాషా, ప్రకాశ్‌రావు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్పీవీఎన్ విద్యార్థుల నృత్యం

● జిల్లా గోసంరక్షణ శాలలో జాతీయ పతాకాన్ని ఈవో రామాంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ రామసుబ్బయ్య, పాలక మండలి మాజీ సభ్యులు శ్రీకాంత్‌నాయుడు, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

● సీ క్యాంప్ నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని హెడ్మాస్టర్ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ ప్రసాద్‌రెడ్డి, శివకుమార్, రిటైర్డ్ హెచ్ఎంలు రామలింగారెడ్డి, కేజేఎల్ కుమార్, నరసింహారావు, నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ హరినాథ్

● రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ కర్నూలు మహిళా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు టీవీస్ విజయకుమార్, మాజీ అధ్యక్షుడు ఎల్‌ఎల్ఎన్ ప్రసాద్, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి, కార్యదర్శి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో..

ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో కమాండెంట్ శామ్యూల్ జాన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పటాలంలోని ఎస్పీవీఎన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

స్వదేశీ ముద్దు.. విదేశీ వద్దు..

స్వదేశీ ముద్దు.. విదేశీ వద్దు అనే నినాదంతో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొంకతి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటరమణ, కోశాధికారి కాంచానం బాలాజీ, కన్వీనర్ జేవీ.శ్రీనివాసులు, గిరిబాబు, శింగరి నాగరాజు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీ.క్యాంప్ రైతు బజార్

మంగళవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	40
వంకాయ	30-34
బెండ	14
పచ్చిమిర్చి	28-34
కాకర	18
బీర	14
క్యాలీఫ్లవర్	40
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	12
ఆలు	20
ఉల్లి	20-24
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	40
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'స్వాతంత్ర్యంతోనే సంక్షేమం'

కర్నూలు(అగ్రికల్చర్): రైతులు బాగుంటేనే దేశం అన్ని రంగాల్లో ముందుటుందని వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఏడీఏ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో వ్యవసాయానికి ఇప్పుడున్నంత గుర్తింపు, ప్రాధాన్యత లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీడీ మల్లికార్జునరావు, ఏడీఏలు ఉమామహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, ఏఓలు అశోక్‌కుమార్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు నాగరాజు, కాసన్న తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో: కర్నూలు మార్కెట్ యార్డులో సెక్రటరీ శివరామక్రిష్ణశాస్త్రి ఏడీ కార్యాలయంలో ఏడీఎం సత్యనారాయణ చౌదరి, జెండాను ఎగురవేశారు. ఈకార్యాలయంలో సూపరింటెండెంట్ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ రహమాన్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, సుందర్‌రాజు, శ్రీనివాసులు, రామక్రిష్ణ పాల్గొన్నారు. జలమండలి కార్యాలయంలో ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, కార్యాలయ ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌లు జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీఎంఐపీ కార్యాలయం వద్ద

కీర్తన ఆశ్రమంలో అల్పాహారం

కర్నూలు(ఎడ్యుకేషన్): స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం స్థానిక సంతోష్‌నగర్‌లోని కీర్తన ఆశ్రమంలో పిల్లలకు విజయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ జె.రేఖ, సభ్యులు పవన్, గోపి, అనిల్, ప్రేమ్, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆశ్రమంలో అల్పాహారం అందజేస్తున్న చైర్మన్ రేఖ

గీతాంజలిలో జెండా వందనం

కర్నూలు(హాస్పిటల్): గాయత్రీ ఎస్టేట్స్‌లోని గీతాంజలి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ముఖ్య అతిథి కరస్పాండెంట్ పెరుగు విజయవర్ధన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ వసంతకుమారి, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ శిల్పి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుశీల నేత్రాలయంలో: బుధవారపేట సుశీల నేత్రాలయ, మెటర్నిటీ హాస్పిటల్‌లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్‌రావు జాతీయజెండాను ఆవిష్కరించారు.


గీతాంజలి కళాశాలలో జెండా వందనం

ఆత్మస్థైర్యంతో మెలగాలి: గురూజీ


దుస్తులు పంపిణీ చేస్తున్న గురూజీ

కర్నూలు(రూరల్): కుష్టువ్యాధిగ్రస్తులు ఆత్మస్థైర్యంతో మెలగాలని శాంతి ఆశ్రమ ట్రస్ట్ వ్యవస్థాపకుడు హిమాలయ గురుదేవులు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం లెప్రసీ కాలనీ కుష్టువ్యాధిగ్రస్తులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	35	33	162	172
బెంగళూరు	24	10	170	134
చెన్నై	0	0	16	05
విజయవాడ	0	0	239	152

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

వీరుల త్యాగఫలం

స్వాతంత్ర్య దినోత్సవాల్లో మాజీ కేంద్రమంత్రి కోట్ల

కర్నూలు(రాజ్‌విహార్): ఎందరో మహానుభావుల త్యాగఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. కోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. అహింసామార్గం ద్వారానే మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం సాధించిపెట్టారని అన్నారు. మహనీయుల త్యాగాలను ఎన్నటికీ మరవకూడదని అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఛైర్మన్ అహ్మద్ అలీఖాన్, ఆకేపోగు వెంకటస్వామి, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీజీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

విద్యుత్ శాఖలో: సీఈ పీరయ్య, ఎస్ఈ భార్గవ రాముడు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాయితీగా పని చేయడమే దేశభక్తి అని అన్నారు. కార్యక్రమంలో డీఈఈలు సాదిక్, ఉమాపతి, ప్రదీప్‌కుమార్, నాగప్ప, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

డివిజన్ కార్యాలయంలో: డీఈఈ తిరుపతిరావు, ఏడీఈ ప్రసాద్, రంగస్వామి, దివాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామరాజు, రాఘవేంద్ర, ప్రసాద్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ కార్యాలయంలో: ఆర్అండ్‌బీ కార్యాలయంలో ఎస్ఈ ఎల్.శ్రీనివాసరెడ్డి, జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఈ వెంకటరమణిరెడ్డి, హెచ్‌డీ ప్రసాద్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

డివిజన్ ఆఫీసులో: ఆర్అండ్‌బీ కర్నూలు డివిజన్ కార్యాలయంలో ఈఈ జయరామిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డీఏఓ వెంకటరమణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో కార్యాలయంలో: ట్రాన్స్‌కో కన్‌స్ట్రక్షన్ ఎస్ఈ గౌరిశంకర్, ఓఅండ్ఎం ఎస్ఈ కోటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఈలు శ్రీనివాసులు, కుమార్, ఏడీఈలు గంగన్న, రాజులయ్య, శివకుమార్, ఏఈలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వేతనం పెంచండి: జేఏసీ

కర్నూలు(అగ్రికల్చర్): అర్చకులు, ధార్మిక సిబ్బంది గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచాలని అర్చక, ధార్మిక జేఏసీ చైర్మన్ నక్కలమిట్ట శ్రీనివాసులు, సెక్రటరీ పూజారి సాయినాథ్ డిమాండ్ చేశారు. జేఏసీ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. చాలీచాలని జీతాలతో అర్చకులు, ధార్మిక ఉద్యోగులు సతమతమవుతున్నారని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అర్చకులకు ఈ సంవత్సరం మంజూరైన రూ.74 కోట్ల నిధులను వెంటనే సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుచేయాలని వారు డిమాండ్ చేశారు. అర్చకులు, ధార్మిక సిబ్బందికి వెంటనే రుణాలు పంపిణీ చేయాలని, అర్చక వృత్తిలో ఉన్న 2 శాతం బ్రాహ్మణులకే కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, మిగతా కులాలవారిని నిర్లక్ష్యం చేయడం అన్యాయమని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీరాములు, సాయితేజ పాల్గొన్నారు.

పరస్పర సహకారంతోనే అభివృద్ధి

● డీసీసీబీ సీఈవో

పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో రామాంజనేయులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకు ఆవరణలో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డీసీవో సుబ్బరావు, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, శివలీల, సునీల్‌కుమార్, ఏజీఎం త్రినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మాష్టమి సంబరం

కర్నూలు(కల్చరల్): నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని శ్రీకృష్ణ మందిర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రెండో రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో ఉదయం శ్రీకృష్ణ రుక్మిణీదేవి అభిషేకం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ భవన్ నుంచి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకృష్ణ చిత్ర పటాన్ని వాహనంలో ఊరేగించారు. బాలలు వివిధ వేషధారణలతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నాగేశ్వరరావు యాదవ్, తిమ్మయ్య యాదవ్, మద్దిలేటి యాదవ్, రామ్మోన్ యాదవ్, నాగేంద్రయాదవ్, రాజూ యాదవ్ పాల్గొన్నారు.

● ఇస్కాన్ మందిరంలో...

బంగారుపేటలోని అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం ధ్యానకేంద్రంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ పూజలు నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు శుభదర్శన హారతి, ఇస్కాన్ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాద హారతి, ఇస్కాన్ తిరుపతి బోధకుడు హేమ హరిదాస్‌తో ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి ఉత్సవాన్ని నిర్వహించారు. రాత్రి 7 గంటలకు మహా శంఖాభిషేకం, అనంతరం 1008 రకాల మహారాజ భోగ నైవేద్యం సమర్పించారు.

●నేడు వ్యాసపూజ

ఇస్కాన్ సంస్థాపక ఆచార్యులు శ్రీల భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల 121వ వ్యాసపూజ బుధవారం నిర్వహిస్తున్నట్లు ధ్యాన కేంద్రం నిర్వాహకులు వైష్టవదాస ప్రభు, చైతన్య చంద్రపతిదాస ప్రభు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి వివిధ రకాల పూజలు నిర్వహించి 12 గంటలకు సంపూర్ణ ప్రసాద వితరణ చేస్తానమి తెలిపారు.

● సర్వేపల్లి విద్యా నిలయంలో..

కృష్ణానగర్‌లోని సర్వేపల్లి విద్యా సంస్థల్లో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక వైభవంగా నిర్వహించారు. విద్యా సంస్థల అధినేత శేషన్న ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలబాలికలు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి.


సర్వేపల్లి స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమం


కృష్ణాష్టమి సందర్భంగా యాదవ సంఘం నాయకుల ర్యాలీ

జెండా వందనం

కర్నూలు(కలెక్టరేట్/న్యూసిటీ/అగ్రికల్చర్/ఎడ్యుకేషన్) కలెక్టరేట్ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 రామస్వామి, డీఆర్వో గంగాధరగౌడ్, కలెక్టరేట్‌లోని రెవెన్యూ సిబ్బంది పతాకావిష్కరణలో పాల్గొన్నారు. కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ సత్యనారాయణ దంపతులు జెండా ఆవిష్కరించారు. ఆయన సతీమణి, కుమారుడు, సీసీలు అంజన్‌బాబు, రవి కుమార్, బంగ్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● నగరంలోని అన్ని పోలీసుస్టేషన్లలో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గోపినాథ్‌జెట్టి జెండా ఆవిష్కరించారు. విజిలెన్స్ కార్యాలయంలో ఎస్పీ శివకోటి బాబురావు జెండా ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రమణ మూర్తి, ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ రామచంద్రా, అలాగే వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఫోర్త్‌టౌన్, కర్నూలు రూరల్, తాలుకా, ఉల్లిందకొండ పోలీసుస్టేషన్లలో సంబంధిత సీఐలు, ఎస్ఐలు జెండా ఎగురవేశారు.

● 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం పోస్టాఫీసులు ఘనంగా నిర్వహించారు. కర్నూలు పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగానాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఎంపీ బుట్టా రేణుక తన కార్యాలయం వద్ద 71వ స్వాతంత్ర్యదినోత్సవంలో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

● ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఇన్‌చార్జి డీసీ శ్రీరాములు జెండా ఎగురవేశారు.

● జిల్లా పరిషత్‌లో జడ్పీ సీఈవో ఈశ్వర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో ప్రతాప్‌రెడ్డి, ఏఓ భాస్కర్‌నాయుడు, చైర్మన్ అశ్వినికుమార్, పంచాయితీ మినిస్టీరియల్ ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షుడు దస్తగిరిబాబు, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, జిల్లా పరిషత్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

● దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని హంద్రీనీవా ప్రాజెక్టు ఈఈ పాండురంగయ్య అన్నారు. హంద్రీనీవా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఇంజనీర్లు పాల్గొన్నారు.

● ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భవన్‌లో జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంల్లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ హుసేన్, ట్రెజరర్ గోవిందు, నాయకులు మగ్బుల్, బాలకృష్ణ, జాకీర్, గౌష్ బాష, ఇషార్ అహ్మద్, దాసు పాల్గొన్నారు.

● సీ క్యాంపులోని మైనార్టీ భవన్‌లో ఆల్‌మేవా జిల్లా అధ్యక్షుడు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ షంషుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రియాజ్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ హహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

● కేశవరెడ్డి విద్యాసంస్థల ప్రాంగణాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలను జరుపుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితచరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్షల్ ఆర్ట్స్, ఆటలు, పాటలు, దేశభక్తి గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.భరత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు.

● లక్ష్మీపురంలోని రిడ్జ్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల సీఈఓ గోపినాథ్, ప్రిన్సిపాల్ రాజేంద్రన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

● రవీంద్ర విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను రవీంద్ర విద్యాసంస్థల అధినేత జీ.పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీఎస్ఈ బ్లాక్ ప్రిన్సిపాల్ మమత, హెచ్ఎం రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● మాంటిస్సోరి గురుకుల క్యాంపస్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు ఎంపి బుట్టారేణుక హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య వీరుల గుణాలను ప్రశంసిస్తూ వారి గుణగణాలను నేటి విద్యార్థులు అలవర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేఎన్‌వీ రాజశేఖర్, గాయనీ రాజశేఖర్, మాథ్యూస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పోలీసు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎస్పీ


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ బుట్టా రేణుక


జెండా ఎగురవేస్తున్న విజిలెన్స్ ఎస్పీ శివకోటి బాబురావు


మైనార్టీ భవన్‌లో ఆల్‌మేవా నాయకులు..

మలబార్ ఫెస్టివల్ ప్రారంభం


జెండాను ఎగురవేస్తున్న షానీబ్, పాల్గొన్న సిబ్బంది

కర్నూలు(న్యూసిటీ): మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించినట్లు షోరూం హెడ్ షానీబ్ మంగళవారం తెలిపారు. నగరంలోని షోరూంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఫెస్టివల్‌ను డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ తమన్నా భాటియా, షోరూం ఇండియన్ ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్, రీజినల్ హెడ్ సిరాజ్ ప్రారంభించినట్లు వెల్లడించారు. ఫెస్టివల్ ఆగస్టు 27 వరకు ఉంటుందని, అందరికీ అందుబాటులో ధరల్లో ఆభరణాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో కిరణ్, నూర్ అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న షఫీవుద్దీన్



బీజేపీ కార్యాలయంలో..



రాయలసీమ క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో



కట్టమంచి పాఠశాలలో విద్యార్థినుల విన్యాసం



పాతబస్తీ నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో..



మాధవీనగర్‌లోని సాయిసుబ్బయ్య రవీంద్ర పాఠశాలలో..



పెద్దపాడులోని ఎస్సీ హాస్టల్‌లో ఉత్తమ విద్యార్థికి ప్రశంస

ఎగిరిన మువ్వన్నెల జెండా

కర్నూలు(ఎడ్యుకేషన్): నగరంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యాసంస్థల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. పలువురు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. పాతనగరంలోని ఉర్దూ యూనివర్సిటీలో వైస్‌చాన్స్‌లర్ ముజఫర్ ఆలీ జాతీయ జెండా ఆవిష్కరించారు. డీవీఈఓ కార్యాలయంలో స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాల, డీవీఈఓ కార్యాలయంలో జాతీయ జెండాను డీవీఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్ఐవో వై.పరమేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్, డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.అబ్దుల్ ఖాదర్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆయేషా ఖాతూన్, కేవీఆర్ జూనియర్ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ లాలెప్ప, ప్రభుత్వ టౌన్ మోడల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. చెన్నయ్య, వాసవి మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ పార్వతి, రామయ్య జూనియర్, డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ అవ్వారి వెంకటేశ్వర్లు, విజయగౌరి, నెహ్రూ యువ కేంద్రంలో నరసింహులు, జాతీయ జెండాను ఎగురవేశారు.



సెయింట్ లూర్డ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో..



బాలసాయి పాఠశాలలో విద్యార్థినుల ర్యాలీ



రిడ్జ్ స్కూల్‌లో విద్యార్థుల సంప్రదాయ నృత్యం



అబ్బాస్ నగర్ రవీంద్ర పాఠశాలలో..



ఏపీయుఆర్ స్కూల్‌లో విద్యార్థికి బహుమతి..



ఉస్మానియా కళాశాలలో మొక్కలు నాటుతూ..

గాంధీమార్గంలో నడవాలి: సోమిశెట్టి



జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న సోమిశెట్టి



స్వాతంత్ర్య దినోత్సవాల్లో క్లబ్ సభ్యులు

కర్నూలు(కార్పొరేషన్): యువత గాంధీ లాంటి మహనీయులు చూపిన మార్గంలో పయనించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ శాంతి ఆయుధంగా బ్రిటీషు వారికి నిద్రలేకుండా చేశారని అన్నారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ మహనీయుల త్యాగఫలమేనని గుర్తుచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పర్వేజ్, తిరుపాలుబాబు, అబ్బాస్, నంద్యాల నాగేంద్ర, బాబురాజ్, మహేశ్‌గౌడ్, రవికుమార్ చౌదరి, పార్వతమ్మ, సుశీలమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

యునైటెడ్ క్లబ్‌లో..

కర్నూలు యునైటెడ్ క్లబ్‌లో మంగళశారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. అధ్యక్షులు భీమేశ్వర రెడ్డి జెండాను ఆవిష్కరించారు. యునైటెడ్ క్లబ్ ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే మన దేశ స్వాతంత్ర్యం అని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే.బలరాం, వైస్ ప్రెసిడెంట్ కే.సవారప్ప, కల్చరల్ సెక్రటరీ ఎన్‌డీ క్రిష్టఫర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో స్వాతంత్ర్య దినోత్సవం



డీఎంహెచ్‌వో కార్యాలయంలో జెండా వందనం

కర్నూలు(హాస్పిటల్) కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఉదయం క్యాజువాల్టీ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాంప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ కృష్ణానాయక్, డాక్టర్ మాణిక్యరావు, జే.వీరస్వామి, వైద్యులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో: కర్నూలు వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాంప్రసాద్‌ను జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు పి.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్స్, వైద్యులు పాల్గొన్నారు.



లక్ష్మిపురంలోని విజయ నర్సింగ్ కళాశాలలో ఛైర్మన్ ఆర్.శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు.

ఫ్యాన్లు, నిత్యావసరాల పంపిణీ

కల్లూరు: పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మ అంధుల పాఠశాలలో మంగళవారం 3 ఫ్యాన్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ట్రెజరీ ఆఫీసర్స్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కృష్ణమూర్తి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీధర్‌మూర్తి, సభ్యులు చలపతిరావు, వెంకటరెడ్డి, సత్యం, అనిమిరెడ్డి పాల్గొన్నారు.

'ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కి వ్యతిరేకం'

కర్నూలు(కార్పొరేషన్): ఉమ్మడి సర్వీసు నిబంధనలకు తాము వ్యతిరేకమని ఎస్టీయూ నగర అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి హకీం తెలిపారు. సలాంఖాన్ భవనంలో మంగళవారం నగరశాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించి ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సుధీర్, సురేష్, బాబు, హరి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

దేశభక్తిని పెంపొందించాలి: తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి

కల్లూరు: ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంచుకునేందుకు కృషి చేయాలని కల్లూరు తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య వీరుల త్యాగాలను పిల్లలు, యువకులకు తెలిపి వారిలో దేశభక్తిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చౌదరి, ఆర్ఐలు సత్యదీప్, సంజీవరెడ్డి, సర్వేయర్ బాలునాయక్, మల్లికార్జున, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం





గూడూరు నగర పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ నయూమ్ అహహ్మద్, ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనాథ్, సి.బెళగల్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో సిద్ధలింగమూర్తి

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలాడింది. భరత మాత దాస్య శృంఖలాలను తెంచుకొని స్వేచ్ఛా వాయువులను పీల్చేలా పోరాడిన అమరవీరులను ప్రజలు స్మరించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేశ ప్రగతికి, స్వావలంబనకు పునరంకితమవుతామని ప్రతిన బూనారు.

గూడూరులో..

గూడూరు పట్టణంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో కమిషనర్ నయూమ్ అహ్మద్ జెండాను ఎగురవేశారు. చైర్‌పర్సన్ ఇందిరాసు భాషిణి, వైస్ చైర్మన్ రామాంజనేయులు, మాజీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్‌రాజు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివ శంకర్‌నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ అమానుల్లా, మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణలో వ్యవసాయాధికారి మాధురి జెండాలను ఎగురవేశారు. గూడూరు పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ పవన్‌కుమార్, కె.నాగలాపురం పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ మల్లికార్జున, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు జెండాలను ఆవిష్కరించారు. జ్యోతి హైస్కూల్‌లో చైర్మన్ ఎల్. వెంకటేశ్వర్లు, భారతీయ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఎస్ఎండీ గౌస్, రాఘవేంద్ర హైస్కూల్‌లో కరస్పాండెంట్ చంద్రశేఖర్, చనుగొండ్ల విశ్వశాంతి కాన్సెప్ట్ స్కూల్‌లో కరస్పాండెంట్ వేమన్న, జెండాలను ఎగురవేశారు.

ఓర్వకల్లులో..

మహనీయుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చగలుగుతున్నామని తహసీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీవో మాధవీలత కొనియాడారు. 71వ స్వాతంత్ర్య దినం సందర్భంగా మంగళవారం మండలంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాధవీలత, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చంద్రబాబునాయుడు, సీఎల్ఆర్సీ కేంద్రంలో ఏపీడీ వీరన్న, ఎంఆర్సీ భవనంలో ఎంఈవో ఫైజున్నిసాబేగం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ చంద్రమౌళి, ఓర్వకల్లు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, హెచ్.కొట్టాల పాఠశాలలో హెచ్ఎం యాగంటీశ్వరప్ప, ఓర్వకల్లు హైస్కూల్‌లో హెచ్ఎం విజయలక్ష్మి, నన్నూరు నారాయణ బాలికల జూనియర్ కళాశాలలో కళాశాల డీన్ లింగేశ్వరరెడ్డి జెండాను ఎగురవేశారు. బాలభారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ క్లైమెట్ సత్యబాబు జెండాలను ఎగురవేశారు. ఆయా పాఠశాలల్లో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్‌లు పెద్దయ్య, చిన్న అయ్యన్న, చెన్నారెడ్డి, రాజేశ్వరరెడ్డి, చంద్ర మౌళీశ్వరరెడ్డి, బాకర్‌సాహెబ్, సుజాతమ్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సి.బెళగల్‌లో..

మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీసుస్టేషన్, ఐకేపీ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో, అలాగే పోలకల్‌లో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ పెద్దలు పూలమాలలు వేశారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ 71వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ప్రైవేటు పాఠశాలలు సరస్వతీ విద్యామందిర్, మోడల్ స్కూల్, శ్రీమేథ మోడల్ స్కూల్ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఎంపీడీవో సిద్దలింగమూర్తి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మనోహర్‌రావు, ఎంపీపీ నాగమణి, పాండురంగన్నగౌడ్, సర్పంచ్‌లు వెంకటమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

కోడుమూరు(రూరల్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపాల్ రఘురామశర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వెనుక ఎంతో మంది పోరాట యోధుల త్యాగం ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవడం మన కర్తవ్యమని, వారు చూపిన ధైర్యసాహసాలు అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బాలికల దేశభక్తిగీతాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల దగ్గర, ఆసుపత్రుల దగ్గర వసతి గృహాల వద్ద, వాణిజ్య బ్యాంకుల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లెక్చరర్లు బ్రహ్మేశ్వర్, శివశంకర్, లలిత, రజిత సత్యప్రపూర్ణ, సౌజన్యజైన్, బుగ్గన్న, సరోజమ్మ, ఉమాదేవి పాల్గొన్నారు.

ఉల్లిందకొండలో..

కల్లూరు: ఉల్లిందకొండ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షుడు కేవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సెక్రటరీ, డైరెక్టర్లు వెంకటరమణ, మునిస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరు సహకార సంఘం ఆధ్వర్యంలో..

కల్లూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్‌వీ రామకృష్ణ అధ్యక్షతన 71వ స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ వాకిటి మాధవి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కృష్ణా నగర్ బ్రాంచి మేనేజర్ బుజ్జి, ఈశ్వరప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

కోడుమూరులో..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వాడవాడలా మూడు రంగుల జెండా రెపరెపలాడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, నాగార్జున స్కూల్‌లో తహసీల్దార్ రామకృష్ణ జెండాను ఎగుర వేశారు. మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ఎంఈవో అనంతయ్య, పంచాయతీ బోర్డులో ఈవోఆర్డీ రామకృష్ణ జెండాను ఆవిష్కరించగా సర్పంచ్ సీబీ లత, సింగిల్‌విండో మధుసూధన్‌రెడ్డి, ఉప సర్పంచు ప్రవీణ్ పాల్గొన్నారు. పోలీసుస్టేషన్ ముందు సీఐ శ్రీనివాసులు, సాయిరాం కళాశాలలో ఎస్ఐ మహేష్ కుమార్, ఇరిగేషన్ శాఖ ముందు ఏఈ విజయ్‌కుమార్, పరిషత్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆదెయ్య జెండా ఎగురవేశారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ గిరికుమార్‌రెడ్డి, ఆర్ఐ మధుమతి, వీఆర్వోలు ఎల్లప్ప, నారాయణ, పరమేష్, చంద్రశేఖర్, పాండు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.





కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న కర్నూలు డీఎస్‌బీ హెచ్‌సీ సూర్యనారాయణ, ఉల్లిందకొండలో జెండా ఆవిష్కరిస్తున్న రమణారెడ్డి, కోడుమూరులో విద్యార్థులతో తహసీల్దార్ రామకృష్ణ

ఎంపీడీవో మాధవీలతకు ప్రశంసాపత్రం



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ఎంపీడీవో మాధవీలత అందుకున్నారు. - ఓర్వకల్లు

మీసేవ ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు



పాసు పుస్తకాన్ని అందజేస్తున్న తహసీల్దార్ శివశంకర్‌నాయక్

గూడూరు: మీసేవ కేంద్రాల ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్ పొందవచ్చునని తహసీల్దార్ శివ శంకర్‌నాయక్ తెలిపారు. మంగళవారం గూడూరు పట్టణంలోని బసవరాజుకు చెందిన మీ సేవ కేంద్రంలో పట్టాదారు పాసు పుస్తకం, మీసేవ ద్వారా మంజూరు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మీ సేవ కేంద్రంలో పట్టాదారు పాసు పుస్తకం 15 నిమిషాల్లో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసులు, ఆర్ఐ రామలక్ష్మీ, రెవెన్యూ అధికారులు, రాజేశ్వరి, తిమ్మన్న, మీసేవ కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరగబడ్డ జాతీయ జెండా



కోడుమూరు సత్యసాయి డ్రిగీ కళాశాలలో జాతీయ జెండాను తిరగేసి ఎగరేశారు. - కోడుమూరు

650మీటర్ల జాతీయ జెండా ఊరేగింపు..

మంత్రాలయం: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 650 మీటర్ల భారీ జాతీయ జెండాను ఊరేగించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సుజయేంద్ర కాలనీ మీదుగా మఠం వద్దకు వెళ్లి అక్కడి నుండి మాధవరం హైవే రోడ్డు మీదుగా రాఘవేంద్ర సర్కిల్ వరకు జాతీయ జెండా ఊరేగింపును నిర్వహించారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున విద్యార్థులు భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ ఊరేగింపులో విద్యార్థులు తమ దేవభక్తి భావాన్ని చాటుకోని పాల్గొన్నారు. వీరేష్ గౌడు, చాంద్ బాష, థామస్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

వాడ వాడలా మువ్వన్నెల జెండా

- ఘనంగా స్వాతంత్ర వేడుకలు
- పాఠశాలల్లో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు


జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులతో పీఠాధిపతి


కొండపై జెండాను ఎగరవేస్తున్న యువకులు


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

మంత్రాలయం/కౌతాళం/ పెద్దకడబూరు/కోసిగి : నియోజకవర్గంలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి సుభుదేం ద్రతీర్థు లు, రెవెన్యూ కార్యాలయంలో తహసీ ల్దార్ వసుంధర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ డీవో మధుసుధన్‌రెడ్డి, ఏవో కార్యాయలంలో ఏవో శివశంకర్, ఎస్‌బీఐ కార్యాలయం వద్ద మేనేజరు శ్రీనివాస కృష్ణ, మాధవరం జిల్లా హైస్కూల్‌లో ఎంఈవో ఈరన్న, ఆర్‌సీఎల్ పాఠశాలలో హెచ్‌ఎం రామ్మోహన్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ మల్లికార్జున, మంత్రాల యం పోలీస్టేషన్‌లో సీఐ రాము, మండలం లోని పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పీఠాధిపతి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పరిమళ పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరిం చారు. పీఠాధిపతి మాట్లాడుతూ బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా మన జాతీయ నాయకులు చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. పరిమళ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లను అందజేస్తామని, విద్యాభివృద్ధికి మఠం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. మఠం మేనేజరు శ్రీనివాసరావు, ఈఈ సురేష్ కోనాపూర్, చంద్రశేఖర్, ప్రసాద్, రఘు, హెచ్‌ఎం రాఘన్న, ఎస్‌ఐ శ్రీనివాసనాయక్, రాజారెడ్డిలతో పాటు పోలీసు సిబ్బంది, అయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కౌతాళంలో..

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సుబ్రమణ్యంరెడ్డి, రెవెన్యూ కార్యాలయం, మసీదు వద్ద తహసీ ల్దార్ షేక్షావలి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సూర్యనారాయణ, ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో ఈవో మల్లికా ర్జున ప్రసాద్, సొసైటీలో కార్యదర్శి వెంకటేష్, హైస్కూల్‌లో హెచ్‌ఎం జగదీశ్వరయ్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఏఈ మద్దిలేటి, ప్రతిభ హైస్కూల్‌లో కరస్పాడెంట్ దూద్‌బాష, కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేక అధికారిణి ఆంజలదేవి, అయా పాఠశాలల వద్ద హెచ్‌ఎంలు జెండాలను ఎగురవేశారు. ఉరుకుందలో శాంతి చిహ్నంగా పావురాలను ఎగరవేశారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అకట్టుకున్నారు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద పాలక మండలి చైర్మన్‌చెన్నబసప్ప, ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ లక్ష్మీ పాల్గొన్నారు. గోతులదొడ్డి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దాదాపు 300ల మీటర్ల పైన ఉన్న కొండపై దుర్గా యూత్ యువకులు కొండపైకి ఎక్కి జెండాను ఆవిష్కరించడం విశేషం.సభ్యులు నరసింగప్ప, లక్ష్మయ్య, చంద్ర పాల్గొన్నారు.

పెద్దకడబూరులో..

మండలంలోని కల్లుకుంట, కంబలదిన్నె, జాలవాడి, హెచ్.మురవణి, చిన్నకడబూరు, గవిగట్టు, తదితర గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ, మం డల పరిషత్, సొసైటీ, పంచాయతీ తదితర కార్యాలయాల్లో కేజీబీవీ, జడ్పీహె చ్ఎస్, మోడల్, బీసీ హాస్టల్, పోలీస్‌స్టే షన్‌లలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు నాగరాజు, ఎంపీ డీవో పద్మజ, టీడీపీ జిల్లా కార్యదర్శి నరవ రమాకాంతరెడ్డి, ఎంపీపీ రఘురాముడు, ఎస్‌ఐ శివాంజిల్, మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ, సర్పంచ్ అనురాధ, ఎంఈవో మైనుద్దీన్, ఏపీవో భక్తవత్సలం, రవిచంద్రరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కోసిగిలో..

మండల కేంద్రమైన కోసిగితో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ఎంపీడీవో వరలక్ష్మి, రెవెన్యూ కార్యాలయంలో డీటీ రజినికాంత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో ఆంజనే యులు, పంచాయతీ కార్యాలయంలో ఈవో రామాంజినేయులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఆశోక్‌కుమార్, మౌంట్ కార్మెంట్ స్కూల్ నందు ఫాదర్ సీజో, రిజో, మోడల్ హైస్కూ ల్‌లో హెచ్‌ఎం సుధాకర్‌రావు, బాలికల హైస్కూల్ వద్ద హెచ్‌ఎం సువర్ణ, కెజీబీజీ పాఠశాల వద్ద పుష్పలత, చైతన్య పాఠశాల వద్ద హెచ్‌ఎం లక్ష్మన్న, వివేకానంద పాఠశాల వద్ద జ్ఞానేష్, పాఠశాలలల్లో హెచ్‌ఎంలు, కార్యాలయాలల్లో అధికారులు జెండా ఆవిష్కరించారు. పల్లెపాడులో హెచ్‌ఎం బాష ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు గ్రామ పెద్దలు సాంబయ్య, రామిరెడ్డిలు నగదు పంపిణీ చేశారు. బాలికల పాఠశాల వద్ద 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పంపిణీ చేశారు.

ఈరన్న స్వామి సన్నిధిలో ఎంపీ బుట్టా రేణుక


స్వామి దర్శనార్థం వస్తున్న కర్నూలు ఎంపీ బుట్టా

కౌతాళం: ఉరుకుంద ఈరను కర్నూలు ఎంపీ బుట్టారేణుక దర్శించుకున్నారు. ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి సన్నిధిలో ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెను శాలువ, పూలమాలలతో సత్కరించి స్వామి ప్రసాదాన్ని అందించారు. ఎంపీ మాట్లాడుతూ స్వామి దర్శనార్థం తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాన న్నారు. ఈవో మల్లికార్జున ప్రసాద్, పర్యవేక్ష కుడు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వీరసేనారెడ్డి, వైసీపీ నాయకుడు మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి రైతులకు అవగాహన సదస్సులు


ఏవో గోపాల్

కోసిగి రూరల్: మండ లంలో పత్తి పంట గులాబీ రంగు పురుగు బెడద నుండి తప్పించుకునేందుకు బుధవా రం నుంచి రైతులకు అవగా హన సదస్సులు నిర్వహి స్తున్నట్లు ఏవో గోపాల్ తెలిపారు. 16 వతేది నుంచి 23వ తేది వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

వర్షం కోసం పూజలు

కౌతాళం: మండల పరిధిలోని గోతులదొడ్డి గ్రామంలో మంగళవారం గ్రామస్థులు, గ్రామ దేవత దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో తుంగభద్ర నదికి వెళ్లి తుంగా జలాలను తీసుకోని వచ్చి ఆలయంలో దేవికి పూజలు చేశారు. వర్షాలు కురవాలని, పంటలు పండాలని కోరుతూ భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

రిజర్వాయర్ల ద్వారా సాగునీరందేనా..?

- ఆందోళన చెందుతున్న రైతులు

కోసిగి: మండలంలో ఉన్న గురు రాఘవేంద్ర ప్రాజెక్టు రిజర్వాయర్ల ద్వారా ఈ ఖరీఫ్‌లోనైనా సాగునీరందేనా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. దుద్ది రిజర్వాయర్ పరిధిలో 3,700 ఎకరాలు, మూగలదొడ్డి పరిధిలో 3వేల ఎకరాల ఆయకట్టు ఉంది. దాదాపు రూ. 22 కోట్ల వ్యయంతో వీటిని నిర్మించారు. ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క ఏడాది కూడా రైతులకు పంట పొలాలకు సాగునీరందించిన దాఖాలు లేవు. ప్రస్తుతం ఆర్డీఎస్ వద్ద తుంగభద్ర నదిలో నీళ్లు ఉన్నాయి. రిజర్వాయర్‌లోకి నింపి ఈ ఖరీఫ్‌లో సాగునీ రందించాలని రైతులు కోరుతున్నారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏడాది నదిలో నీళ్లు ఉన్నా అధికా రులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మూడేళ్ల నుంచి కోసిగి మండలంలో ఖరీఫ్‌లో వేసిన పంటలు దెబ్బతిని ఎంతో మంది రైతులకు పెట్టిన పెట్టుబడులు రాక ముంబాయి, బెంగుళూరు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వలస వెళ్తున్నారు. పక్కనే ఉన్న పెద్దకడుబూరును కరువు మండలంగా ప్రకటించిన కోసిగిని ప్రకటించకపోవడం దారుణ మని ఆవేదన చెందుతున్నారు. దుద్ది, మూగలదొడ్డి రిజర్వాయర్ల ద్వారానైనా సాగునీరందిస్తే రైతుల పంట పొలాలకు నీరంది కాస్త ఊరట లభిస్తుందని రైతులు కోరుతున్నారు.


ఆర్డీఎస్ వద్ద తుంగభద్ర నదిలో నీరు



సాగునీరందించాలి ప్రస్తుతం తుంగభద్ర నదిలో ఉన్నాయి. దుద్ది, మూగలదొడ్డి రిజ ర్వాయర్లలో నీటిని నింపి పొలాలకు సాగునీరం దించాలి. జీఆర్పీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మండలంలోని రైతులతో కలిసి అందోళన చేపడుతాం.

- మల్లికార్జున, సీపీఎం నాయకుడు

రాఘవరాయుడికి ప్రత్యేక పూజలు

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి మఠంలో గోకులాష్ఠమిని పురస్కరించుకొని బృందావనానికి పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 10గంటల వరకు స్వామి వారి బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించలేదు. అందులో భాగంగా కేవలం కృష్ణుడికి మాత్రమే మఠం పీఠాధిపతి పూజలు నిర్వహించారు. రాఘవరాయడి బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం పూర్ణబోధ పూజ మందిరంలో మూలరాముల వారికి పూజలు నిర్వహించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లదరాయలను విశేషంగా అలంకరించి రథోత్సవంపై అధిష్ఠించి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.



ఆకట్టుకున్న ప్రదర్శన

రౌడూరు గ్రామంలో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. హెచ్‌ఎం కృష్ణమూర్తి, సర్పంచ్ వీరేష్, ఎంపీటీసీ నరసమ్మ, పాల్గొన్నారు.

- కౌతాళం

'జీవో నెంబర్ 151 ప్రకారం జీతాలు చెల్లించాలి'

నందికొట్కూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో నెంబర్ 151 ప్రకారం జీతాలను ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి జీవో 151 అమలైందని, పెంచిన జీతాలను తరగతుల వారిగా ఇవ్వాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పరమేష్, జాకీర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం


పట్టణంలో 100మీటర్ల జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. నందికొ ట్కూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ జాకీర్‌హుసేన్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి మోజెస్, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకట సుబ్బారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, హంద్రీ నీవా డివిజన్ కార్యాలయంలో ఈఈ రెడ్డి శేఖర్‌రెడ్డి, ఆర్టీసీ డిపోలో డీఎం కులశేఖర్‌రెడ్డి, విద్యుత్ కార్యాలయం వద్ద ఏడీఈ రామసుబ్బారెడ్డి, సబ్‌జైలులో సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఏపీ ఎన్జీవో భవనంలో అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జాబ్‌పాల్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణేశ్వరరావు, పటేల్ సెంటర్‌లో సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కు బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించి జెండాను ఎగుర వేశారు. కేజీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు గుంతా పాండురంగయ్య, భీమిశెట్టి వెంకటశెట్టి, రామ్మూర్తి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సాయిరాం డిగ్రీ కళాశాల ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, రామకృష్ణ విద్యాపీఠంలో మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, బ్రాహ్మణ కొట్కూరు, వడ్డెమాను, మల్యాల, కొణిదేల, దామగట్ల, బిజినవేముల గ్రామాల్లోని జడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆయా పాఠశాలల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నందికొట్కూరు టౌన్‌లో..

పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి ఆవిష్కరించారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకట రమణ, సెయింట్ మేరీస్ పాఠశాలలో కరస్పాండెంట్ కెన్నడీ, నవనంది పాఠశాలలో శ్రీధర్, శ్రీవాణి పాఠశాలలో నిర్మలాదేవి, విజయవాణి పాఠశాలలో కరస్పాండెంట్ రామిరెడ్డి, పావని హైస్కూల్ కరస్పాండెంట్ ఈశ్వరయ్య, కృష్ణవేణి పాఠశాలలో కరస్పాండెంట్ ధనుంజయ, స్కాలర్ స్కూల్‌లో శివప్రసాద్ జెండాను ఎగు రవేశారు. చైతన్య పాఠశాల విద్యార్థులు 100మీటర్ల జెం డాను ప్రదర్శించారు. నంది జూనియర్ కళాశాల పిన్సిపాల్ శ్రీకాంత్, శ్రీసాయి బీఈడీ కళాశాల, రామకృష్ణ విద్యాపీఠంలో మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, మహమ్మదీయ మదరాసలో హాజీ మాబుసాహెబ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేసిన పిరమిడ్ ఆకృతులు, డంబెల్స్ ఆకట్టుకున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో క్రీడల్లో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

జూపాడుబంగ్లాలో..

మండలంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో సుబ్బారెడ్డి జెండాను ఆవిష్కరించారు. తంగడంచ సాంకేతిక విత్తన పరిశోధన కేంద్రం వద్ద శాస్త్రవేత్త జాఫర్‌బాషా, తహసీల్దార్ కార్యాలయం ముందు డిప్యూటీ తహసీల్దార్ గౌరీశంకర్‌శర్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ అశోక్, ఎస్సీ బాలికల హాస్టల్‌లో వార్డెన్ రజినమ్మ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ హేమచంద్ర, కస్తూర్బా పాఠశాలలో ఎస్‌వో యశోద, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ హుసేన్ వలి, గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, సర్పంచ్‌లు రాణెమ్మ, రామలక్ష్మమ్మ, కడియం లక్ష్మీదేవి, రవికాంత్, లక్షీదేవమ్మ, విజయ్‌కుమార్, పద్మజ పాల్గొన్నారు.

పగిడ్యాలలో..

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద అధికారులు జెండాను ఎగరవేశారు. ఎంపీడీవో, వ్యవసాయ, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయాల వద్ద ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కుమారస్వామి, ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరసింహులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లోని ప్రాథమికోన్నత, ప్రాథమిక, జడ్పీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగుర వేశారు. ఆయా పాఠశాలల వద్ద విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.






నందికొట్కూరులో జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్, పిరమిడ్ ప్రదర్శన చేస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, జూపాడుబంగ్లాలో, కస్తూర్బాలో నృత్యం చేస్తున్న బాలికలు, పగిడ్యాలలో జెండాను ఎగర వేస్తున్న అధికారులు

పుస్తకాలు, బ్యాగులు, పలకల పంపిణీ

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లాలోని సిద్ధేశ్వరంపేట ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అజ య్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పలక లు, పెన్నులు ఎస్ఐ అశోక్, ఎంఈవో శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల చదువు కోసం సహాయం చేయడంపై వారిని అభినందించారు. స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులు, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. మంచి పనులకు తాము అండగా ఉంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, సర్పంచ్ రాణెమ్మ, ఎంపీటీసీ వెంకటమ్మ, మండల నాయకులు కృష్ణయ్యయాదవ్, ఫౌండేషన్ అధ్యక్షుడు మహేష్, సభ్యులు రవీంద్ర, మోహనరావు, విక్రమ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బహుమతి ప్రదానం

జూపాడుబంగ్లా: పారుమంచాల, జూపాడుబంగ్లా హైస్కూళ్లలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దాతలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పారుమంచాలలో మొదటి ర్యాంకు సాధించిన మహమ్మద్ రఫిక్ అనే విద్యార్థికి గ్రామానికి చెందిన రూపలత రూ. 10వేలు, అదే గ్రామానికి చెందిన శేషయ్య అనే వ్యక్తి మొదటి, రెండో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ. 2,500 నగదు, శరభారెడ్డి తల్లిదండ్రులు లేని 30మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జూపాడుబంగ్లా జడ్పీ పాఠశాలలో పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జోసెఫ్, మాబున్నీలకు ఫ్రెండ్స్ హెల్ప్ యూత్ అధ్య క్షుడు గోపాల్ నగదు అందజేశారు.


పారుమంచాలలో విద్యార్థికి నగదు అందజేస్తున్న రూపలత


జూపాడుబంగ్లాలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

'నాయీ బ్రాహ్మణుల మద్దతు టీడీపీకే'

గోస్పాడు: నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన టీడీపీ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గోస్పాడు, జిల్లెల్ల, యాళ్లూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న నాయీ బ్రాహ్మణులకు సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రోత్సాహకాలు కల్పించారని, నంద్యాల ఉప ఎన్నికలో నాయీ బ్రాహ్మణుల మద్దతు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఇవ్వాలని కోరారు.

బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్య


మాట్లాడుతున్న ఆనందసూర్య

బండిఆత్మకూరు: రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య అన్నారు. మంగళవారం ఆయన నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ ఎన్నికల కేంద్ర కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం ఎదుగుదలకు దోహదపడేది బ్రాహ్మణులేనని, అటువంటి బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించి అందులో రూ.214 కోట్లు ఇప్పటికే ఖర్చు చేసినట్లు తెలిపారు. నంద్యాలలో రూ.45 లక్షలతో 217 మంది బ్రాహ్మణులు లబ్ధిపొందారన్నారు. ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధే టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి దోహదపడుతుందని అన్నారు. నంద్యాలలో బ్రాహ్మణులకు 200 ఇళ్లు కేటాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, నంద్యాలలో బ్రాహ్మణులంతా టీడీపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీశర్మ, అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవిచంద్రశర్మ, పీఆర్వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆదరించండి ..అభివృద్ధి చేస్తా: భూమా బ్రహ్మానందరెడ్డి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డి

నంద్యాల రూరల్: తెలుగుదేశం పార్టీని ఆదరించండి.. అభివృద్ధి చేస్తామని నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చాబోలు గ్రామంలో ఆయన ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ప్రచారం సాయంత్రం వరకు సాగింది. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటించి ఇంటింటి ప్రచారం చేశా రు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బాబాయి భూమా నాగిరెడ్డి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటర్లకు సుపరిచితుడేని, ఆయన నంద్యాల అభివృద్ధికి చేసిన కృషి మరే నాయకుడు చేయలేదన్నారు. తన తుది శ్వాస విడిచేంత వరకు నంద్యాల నియోజక వర్గ అభివృద్ధి కోసం పరితపిస్తూ పాటుపడే వారని అన్నారు. భూమా నాగిరెడ్డి ఆశయాలను వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల అభివృద్ధికి కావాల్సినన్ని నిధులను మంజూరు చేస్తూ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నార న్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించే బృహత్తర ప్రణాళికను తయారు చేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడంలో చంద్రబాబు నాయుడికి మరొకరు సాటి రారన్నారు. ఈ నెల 23వ తేదీన జరగనున్న ఉప ఎన్నిక పోలింగ్‌లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నంద్యాల అభివృద్ధికి దోహదపడాలని ఆయన ఓటర్లను కోరారు. అనంతరం బంగి అనంతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు శివలింగం, శివన్న, గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి: భూమన


సమావేశంలో మాట్లాడుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీ నుంచి టీడీపీలోకి మారిన 21 మంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే రాజీనామా చేయించాలని వైసీపీ నేత భూమన కరుణా కర్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాల యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి 6 సంవత్సరాలు ఉన్నప్పటికీ రాజీనామా చేయించి వైసీపీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. వైసీపీ నైతిక విలువలతో కూడుకున్నదని తెలిపారు. కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు చేయలేదన్నారు. టీడీపీ అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం




బండిఆత్మకూరు జ్యోతి స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన, పాణ్యం చర్చి వద్ద క్రైస్తవుల జెండావిష్కరణ, గోస్పాడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

బండిఆతకూరు: 71వ స్వాతంత్ర్య దిన సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ విష్ణునారాయణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ జ్ఞాన సూర్యుడు, ఆసుపత్రుల్లో డాక్టర్లు కాంతారావునాయక్, జగన్మోహన్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, హాస్టల్‌లో వార్డెన్ శ్రీధర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగేశ్వర రెడ్డి అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి ప్రవీణ్‌లు జాతీయ పతాకాలు ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. అలాగే జ్యోతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ బలరామిరెడ్డి, రాఘవేంద్ర స్కూల్‌లో వెంకటసుబ్బారెడ్డి, వాణి స్కూల్‌లో దశరథరామిరెడ్డిలు త్రివర్ణ పతాకాలు ఎగుర వేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

పాణ్యంలో

మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పోలీస్ స్టేషన్‌లో సీఐ పార్థసారథిరెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, గ్రామ పంచాయతీ ఈవో సుదర్శన్‌రావు, ఎంఈవో కోటయ్య, ఎంఏవో ఉషారాణి, తహసీల్దార్ అనురాధ, హెచ్‌ఎం తిమ్మారెడ్డి తదితరులు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో..

ఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో పాస్టరేట్ ఏసన్న జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారాయణమ్మ, బాలానాయక్, భాస్కర్‌రావు, దేవరాజు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

గోస్పాడులో..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నరేష్, తహసీల్దార్ కార్యాలయంలో సుధాకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంగన్న, ఎంఈవో అబ్దుల్ కరీం, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఇష్రత్‌బేగం త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నాయకులను స్మరించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గడివేములలో..

గడివేముల మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతి రెవెన్యూ కార్యాలయంలో, తహసీల్దార్ నాగకళ్యాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి, గడివేముల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జమాల్‌బాషా, చిందుకూరు ప్రాథమిక పాఠశాలలో చిందుకూరు సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, దుర్వేశి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంగజాల భారతి, భారత్ గ్యాస్ కార్యాలయంలో రవికిరణ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

71 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

గడివేముల మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల ఫొటోలు, 71 అడుగుల జాతీయ జెండాతో పాఠశాల నుంచి గడివేముల బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకొని చేసిన విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి.

సేవకు ప్రశంసలు

ఉత్తమ సేవలు చేసినందుకు గడివేముల మండలంలోని డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, గని వీఆర్వో ఎన్వీ మురళి మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రసంశా పత్రాలను అందుకున్నారు. వీరిని గడివేముల తహసీల్దార్ నాగకళ్యాణి, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

వాడవాడలా వేడుకలు

నంద్యాల (ఎడ్యుకేషన్): స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాలలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో, వామపక్ష పార్టీ కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మహానందిలో..

మహానందిలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బరాయుడు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ పెద్దయ్యానాయుడు, ఎంపీడీవో నరసింహులు, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూల్, మహానందీశ్వర దేవస్థానం కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.



గడివేముల పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, మహానందిలో జెండావిష్కరణ

నేడు ఆటో డ్రైవర్లకు లైసెన్స్ మేళా

పత్తికొండటౌన్: ఆదోని ఆర్టీవో కార్యాలయంలో బుధవారం ఆటో డ్రైవర్లకు లైసెన్సు మేళా నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ డివిజన్ సెక్రెటరీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ విద్యార్హతతో సంబంధం లేకుండా కేవలం నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్సు ఉన్న వారు రెండు ఫొటోలు, మెడికల్ సర్టిఫికెట్‌తో లైసెన్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఉదయం 10.30లకు లైసెన్సు మేళా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

● పాల్గొన్న అధికారులు ● పాఠశాలలు, కళాశాల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


ఎఫ్‌ఆర్ఐ స్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు


మద్దికెరలో..


తుగ్గలిలో..


పత్తికొండలోని టీడీపీ కార్యాలయంలో..

పత్తికొండటౌన్: స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళ అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. అలాగే ర్యాలీలు కూడా నిర్వహించారు. యువస్పందన ఆధ్వర్యంలో స్థానిక తేరుబజారులో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంధుల క్రికెట్ జాతీయ క్రీడాకారుడు ప్రేమ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

మద్దికెరలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగురవేశారు. పాఠశాలలు, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తుగ్గలిలో..

స్వాతంత్ర్య వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఆర్సీ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ వైద్యశాలలో సంబంధిత అధికారులు జెండాను ఎగురవేశారు.

దేవనకొండలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పది ఫలితాల్లో అధికంగా మార్కులు సాధించిన ఎర్రగోటిరాజుతో పాటు మరో ఇద్దరికి సిల్వర్‌మెడల్‌ను అందజేశారు. అలాగే ఎఫ్‌ఆర్ఐ స్కూల్‌లో 10వతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన మొదటి, రెండు, మూడు బహుమతులతో పాటు సబ్జెక్టుల వారీగా అత్యధిక మార్కులు సాధించిన వారికి వెండి మెడల్స్‌ను అందజేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


పత్తికొండలో చిన్నారుల వేషధారణ


పెరవలిలో ఉట్టి కొడుతున్న యువకులు

పత్తికొండ/ టౌన్: హోసూరు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గోపాలకృష్ణుడి దేవాలయంలో పూజలు, సాయంత్రం శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు వాకిటీ శ్రీను, మాజీ సర్పంచ్ వీరభద్రి, బనగాని శీను, మోహన్, ఎంపీటీసీ ఫకృద్దీన్‌తో పాల్గొన్నారు.

మద్దికెరలో..

మద్దికెర, ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పిల్లల వేషధారణ ఆకట్టుకుంది.

తుగ్గలిలో..

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా వేణుగోపాలస్వామికి ఘనంగా పూజలు చేశారు. జొన్నగిరి, జి.ఎర్రగుడి గ్రామాల్లో వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ నాగేష్, నాయకులు నాగప్ప, సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.


పత్తికొండలో చిత్రపటం ఊరేగింపు


మద్దికెరలో..

ప్లాస్టిక్‌పై దండయాత్ర


ప్లాస్టిక్ కవర్లను తగలబెడుతున్న సిబ్బంది

పత్తికొండటౌన్: పట్టణంలోని గ్రామ పంచాయతీ అధికారులు ప్లాస్టిక్ కవర్లపై దండయాత్ర కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. పట్టణంలో వివిధ షాపులలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ కవర్లు, గామసులు తదితర ప్లాస్టిక్ వస్తువులను స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో దగ్ధం చేశారు. ఈవో కృష్ణకుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ అమ్మకాన్ని గ్రామపంచాయతీ నిషేధించిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అధికారులకు సన్మానం

మద్దికెర: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ అధికారులుగా ఎంపికైన తహసీల్దార్ నరసింహులు, ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రాజును మంగళవారం రెవెన్యూ సిబ్బంది అభినందించి సన్మానించారు. అధికారులు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరిన్ని సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, టీడీపీ మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రరావు, వీఆర్‌వోలు పక్కీరప్ప, గోవిందప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆట వస్తువుల విరాళం


ఆట వస్తువులను ప్రారంభిస్తున్న రైల్వే సీనియర్ డీఎంఈ ఎన్‌ఆర్‌కే రాజు

తుగ్గలి: విద్యార్థుల అభివృద్ధి కోసం డు సమ్ థింగ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల కోసం రూ.3లక్షల విలువ చేసే ఆట వస్తువులు విరాళంగా ఇచ్చారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ఉండడంతో మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని రైల్వే సీనియర్ డీఎంఈ ఎన్‌ఆర్‌కే రాజు, ఇందిరా అన్నారు. మండలంలోని చెరువుతండా ప్రాథమిక పాఠశాలలో డుసమ్‌థింగ్‌ఫర్ సొసైటీ వారు ఉయ్యాల, తిరిగే రట్నం, జారుడు బల్లలను మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. గతంలో కూడా ఈ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్స్, పుస్తకాలు, పెన్సిల్, పాదరక్షకాలు అందించడంతో పాటు రూ.50వేలతో పాఠశాలను మరమ్మతు చేయించడంతో రంగులు వేయించారని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ డుసమ్‌థింగ్‌ఫర్ సొసైటీ వారు పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డుసమ్‌థింగ్‌ఫర్ సొసైటీ సభ్యులు వరప్రసాద్, ఖలీల్, ప్రదీప్, రంగా, విద్యాకమిటీ చైర్మన్ స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం బోనాల సమర్పణ


బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

పత్తికొండటౌన్: వరుణదేవుడి కరుణ కోసం పత్తికొండ పట్టణంలో మంగళవారం బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో మారెమ్మవ్వకు మొక్కుబడి చెల్లించేందుకు కాలనీకి చెందిన మహిళలు 101 బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

మద్దికెరలో..

: మండల కేంద్రంలోని కాలువవీధిలో వర్షం కోసం పూజలు చేశారు. మంగళవారం కాలమ్మవ్వ, బొడ్డురాయికి 101 బిందెల నీటిని పోశారు. ఒక్కొక్క బిందె ఒక్కొక్క టెంకాయ చొప్పున కొట్టారు. వర్షాలు కురవాలని రైతులు కోరుకున్నారు.

నేడు ఆటో డ్రైవర్లకు లైసెన్స్ మేళా

పత్తికొండటౌన్: ఆదోని ఆర్టీవో కార్యాలయంలో బుధవారం ఆటో డ్రైవర్లకు లైసెన్సు మేళా నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ డివిజన్ సెక్రెటరీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ విద్యార్హతతో సంబంధం లేకుండా కేవలం నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్సు ఉన్న వారు రెండు ఫొటోలు, మెడికల్ సర్టిఫికెట్‌తో లైసెన్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఉదయం 10.30లకు లైసెన్సు మేళా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

● పాల్గొన్న అధికారులు ● పాఠశాలలు, కళాశాలల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


ఎఫ్‌ఆర్ఐ స్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పత్తికొండటౌన్: స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళ అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. అలాగే ర్యాలీలు కూడా నిర్వహించారు. యువస్పందన ఆధ్వర్యంలో స్థానిక తేరుబజారులో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంధుల క్రికెట్ జాతీయ క్రీడాకారుడు ప్రేమ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

మద్దికెరలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో


మద్దికెరలో..

అధికారులు జెండా ఎగురవేశారు. పాఠశాలలు, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తుగ్గలిలో..

స్వాతంత్ర్య వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి.


తుగ్గలిలో..

మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఆర్సీ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ వైద్యశాలలో సంబంధిత అధికారులు జెండాను



పత్తికొండలోని టీడీపీ కార్యాలయంలో..

ఎగురవేశారు.

దేవనకొండలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పది ఫలితాల్లో అధికంగా మార్కులు సాధించిన ఎర్రగోటిరాజుతో పాటు మరో ఇద్దరికి సిల్వర్‌మెడల్‌ను అందజేశారు. అలాగే ఎఫ్‌ఆర్ఐ స్కూల్‌లో 10వతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన మొదటి, రెండు, మూడు బహుమతులతో పాటు సబ్జెక్టుల వారీగా అత్యధిక మార్కులు సాధించిన వారికి వెండి మెడల్స్‌ను అందజేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


పత్తికొండలో చిన్నారుల వేషధారణ


పెరవలిలో ఉట్టి కొడుతున్న యువకులు

పత్తికొండ/ టౌన్: హోసూరు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గోపాలకృష్ణుడి దేవాలయంలో పూజలు, సాయంత్రం శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు వాకిటీ శ్రీను, మాజీ సర్పంచ్ వీరభద్రి, బనగాని శీను, మోహన్, ఎంపీటీసీ ఫక్రుద్దీన్‌తో పాల్గొన్నారు.

మద్దికెరలో..

మద్దికెర, ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పిల్లల వేషధారణ ఆకట్టుకుంది.

తుగ్గలిలో..

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా వేణుగోపాలస్వామికి ఘనంగా పూజలు చేశారు. జొన్నగిరి, జి.ఎర్రగుడి గ్రామాల్లో వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ నాగేష్, నాయకులు నాగప్ప, సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.


పత్తికొండలో చిత్రపటం ఊరేగింపు


మద్దికెరలో..

పాఠశాలకు ఆట వస్తువుల విరాళం


ఆట వస్తువులను ప్రారంభిస్తున్న రైల్వే సీనియర్ డీఎంఈ ఎన్‌ఆర్‌కే రాజు

తుగ్గలి: విద్యార్థుల అభివృద్ధి కోసం డు సమ్‌థింగ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల కోసం రూ.3లక్షల విలువ చేసే ఆట వస్తువులు విరాళంగా ఇచ్చారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ఉండడంతో మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని రైల్వే సీనియర్ డీఎంఈ ఎన్‌ఆర్‌కే రాజు, ఇందిరా అన్నారు. మండలంలోని చెరువుతండా ప్రాథమిక పాఠశాలలో డుసమ్‌థింగ్‌ఫర్ సొసైటీ వారు ఉయ్యాల, తిరిగే రట్నం, జారుడు బల్లలను మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. గతంలో కూడా ఈ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్స్, పుస్తకాలు, పెన్సిల్, పాదరక్షకాలు అందించడంతో పాటు రూ.50వేలతో పాఠశాలను మరమ్మతు చేయించడంతో రంగులు వేయించారని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ డుసమ్‌థింగ్‌ఫర్ సొసైటీ వారు పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డుసమ్‌థింగ్‌ఫర్ సొసైటీ సభ్యులు వరప్రసాద్, ఖలీల్, ప్రదీప్, రంగా, విద్యాకమిటీ చైర్మన్ స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల నుంచి కాపాడండి

● భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన

డోన్(రూరల్): తన భర్త వేధింపుల నుంచి తనను కాపాడాలని భార్య భర్త ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. డోన్ పట్టణం ఇందిరానగర్‌కు చెందిన రాజేశ్వరి, పాతపేటకు చెందిన పవన్‌కుమార్‌కు నాలుగేళ్ల కింద ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం కుటుంబ కలహాలతో భార్య రాజేశ్వరి భర్త పవన్‌కుమార్‌పై కేసు పెట్టారు. హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో పనిచేస్తూ వేరు కాపురం ఉంటున్న తనను భర్త పవన్‌కుమార్ అక్కడకు వచ్చి బెదిరింపులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త వేధింపుల నుంచి తనకు రక్షణ కల్పించేవరకు తన భర్త ఇంటి ముందు నుంచి కదిలేది లేదని భీష్మించుక కూర్చున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.


భర్త ఇంటి ఎదుట ఆందోళన

ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి కృషి: కేఈ ప్రతాప్

డోన్: నియోజకవర్గంలో ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని నియోజవకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కేఈ స్వగృహంలో పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు కేఈ ప్రతాప్‌ను కలిశారు. ముస్లిం, మైనార్టీ ముఖ్యనేత రహింఖాన్, ఈద్గా కమిటీ కార్యదర్శి అక్బర్‌బాషా, కోశాధికారి జమాల్, జామియా మసీదు ఇమామ్ సిబతుల్లా, అల్లాబకాష్‌తోపాటు వందలమంది ముస్లింలు కలిసి తమ సమస్యలను విన్నవించారు. షాదీఖానాకు కొత్త కమిటీని నియమించాలని కోరారు. పేద ముస్లింలకు షాదీఖానా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేఈ ప్రతాప్ మాట్లాడుతూ ఉప ఎన్నిక అనంతరం షాదీఖానాకు కొత్త కమిటీ నియామకంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కేఈ కుటుంబం మొదటి నుంచి డోన్‌లో ముస్లిం, మైనార్టీలకు అండగా ఉంటూ అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ముస్లిం, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారులతో త్వరలో డోన్‌లో ముస్లింలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, మాజీ ఎంపీపీ టి.ఇ.శేషఫణిగౌడ్, అన్వర్, చాంద్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కృష్ణ జయంతి వేడుకలు

ఎమ్మిగనూరు: పట్టణంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక అన్నమయ్య సర్కిల్‌లో వెలసిన శ్రీ వెంకటసాయి ఆలయం నుంచి భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రతంలో శ్రీ కృష్ణుడి ప్రతిమను ఉంచి పట్టణ వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా యువకులు గీతాలను ఆలపిస్తూ రథం ముందు వేసిన కోలాటాలు అకట్టుకున్నాయి. గాంధీనగర్‌లో చిన్నారి కృష్ణుడి వేషధారణలో అలరించింది.

కృష్ణుడి వేషధారణలో చిన్నారి ►



త్రివర్ణ పతాక రెపరెపలు

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా వందనం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఎమ్మిగనూరు టౌన్/రూరల్/గోనెగండ్ల/నందవరం :
ఏ దేశమేగినా..ఎందుకాలిడినా.. ఏ పీఠమెక్కినా.. ఎవ్వరెదురైనా పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవం..

ఈ దేశభక్తి గీతం చిన్నప్పటినుంచీ మనకు ఎరుకే.. 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళశారం ఎమ్మిగనూరు నియోజకర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, వివిధ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. స్థానిక వెంకటాపురం కాలనీలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ప్రభుత్వ ఆసు పత్రిలో సూపరింటెండెంట్ బాలయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. వేణువిద్యాల యంలో కరస్పాడెంట్ యుయు ఉరుకుంద, నారా యణ పాఠశాలలో ఏజీఎం రమణారెడ్డి, రవీంద్రభారతిలో ప్రిన్సిపాల్ అల్తాఫ్, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కరస్పా డెంట్ శ్రీదేవి, హెచ్‌ఎం భాస్కర్ శర్మలు జెండాను ఎగరవేశారు. రావూస్ డిగ్రీ కళాశాల, దీక్ష జూనియర్ కళాశాల, వైష్ణవి డిగ్రీ, జూనియర్ కళాశాల, కస్తూరి పాఠశాలలో ప్రముఖులు జెండా వందనంలో పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్..

గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కార్యాలయంలో ఎంపీడీవో రమణమూర్తి, రెవెన్యూ కార్యాలయంలో డీటీ లక్ష్మణ్‌దాసు, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ జమ్మన్న, ఐసీడీఎస్‌లో వై.లక్ష్మి, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రసాద్, లతో పాటు మండల పరిధిలోని బనవాసి ఏపీఆర్ జేసీలో ప్రిన్సిపల్ శ్రీనివాసగుప్త, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ షాజిదాబేగం, జవహర్ నవోదయ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.ఎన్. ప్రకాష్, కిష్టయ్య, కడివెళ్ల మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పద్మావతి జెండాను ఎగురవేశారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీపీఐ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ మునిస్వామి గౌడ్, ఐకేపీ కార్యాలయంలో సీసీ లలితరాణి లు జెండాను ఆవిష్కరించారు. ఏపీఎం చంద్రశేఖర్, నరసప్ప, ఇక్బాల్, ఆర్‌ఐ రామయ్య, వీఆర్వో గురురాజారావు, ఐకేపీ సిబ్బంది సరస్వతి, పాఠశాల, కళాశాలల సిబ్బంది ఏటీపీ శ్రీదేవి, సావిత్రి, శారద, అయ్యప్ప, సత్యవతి, ఖాన్, అబ్దుల్, విజయలక్ష్మి, ప్రభావతి, జహీర్, చంద్రశేఖరన్, శ్రీనివాసులు, బాలాజినాయక్, శ్రీనివాసరావు, బసవరాజు, రామారావ్ పాల్గొన్నారు.



పెద్దనేలటూరులో జెండా వందనంలో పాల్గొన్న విద్యార్థినులు



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రమణమూర్తి



వేణు విద్యాలయంలో..

గోనెగండ్లలో..

మండల కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సరిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ కృష్ణమూర్తి, హెచ్. కైరవాడి, గోనెగండ్ల, సహకార బ్యాంకుల దగ్గర సీఈవోలు గోపాల్‌రెడ్డి, ఇసాక్ సాహెబ్‌లు జెండాను ఎగరవేశారు. పెద్దనేలటూరు గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఎర్రబాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. తిప్పనూరు గ్రామంలో రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1-5వ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రమోద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎంపీపీ నసురుద్దీన్, కో అప్షన్ సభ్యులు బందెనవాజ్, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణ మ్మ, దరగల మాబు, తిరుపతయ్య, నూర్‌అహ్మద్, మందకల్లు, జంగం శంకరయ్య, అగ్రహారం పంచాయతీ కార్యదర్శి వెంక టేశ్వర్లు, సర్పంచ్ యశోదమ్మ పాల్గొన్నారు.

నందవరంలో..

రెవెన్యూ కార్యాలయంలో డీటీ రాఘవేంద్ర, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ జగన్‌మోహన్ యాదవ్, పశువైద్య శాఖలో డాక్టర్ హేమంత్, ఏవో శ్రీనివాసులు, పీహెచ్‌సీలో నిర్మల, ముగతి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రంగనాయకులు, నాగలదిన్నె పంచాయతీ కార్యాలయంలో అయ్యపురెడ్డి జెండా ఆవిష్కరించారు. లక్ష్మన్న, గోవ్వల జయరాముడు, దీప, ఎస్తే రాణి, సుధారాణి, పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

ఎమ్మిగనూరు: నియోజకవర్గంలో వాడవాడలా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విద్యార్థులు, యువకులు జరుపుకున్నారు. కోర్టులో జడ్జి వాసుదేవ్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సీఐ ప్రసాద్, పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ హరిప్రసాద్, జూనియర్ కళాశాల, జెడ్పి బాలికోన్నత పాఠశాల, బాలికల కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నలంద, వైష్ణవి జూనియర్, హైస్కూల్, బీఈడీ, డీఎడ్, ఉషోదయ, మదర్ థెరిస్సా, జీఎంఆర్, మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్ళ, నిర్వాహకులు జెండాను ఎగరవేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. స్థానిక లైట్ వెహికల్స్ అసోసియేషన్, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, కార్పెంటర్ల అసోసియేషన్ దగ్గర మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డిలు జెండాను ఎగరవేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.



మాచాని సోమప్ప హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన



జెండా ఎగురవేస్తున్న టీడీపీ నాయకుడు తిక్కారెడ్డి

పోలీస్ స్టేషన్‌లో నెమలి అప్పగింత

నందవరం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జగన్మోహన్‌కు మంగళవారం రైతులు నెమలిని అప్పగించారు. పొలాల్లో మందు పిచికారి కోసం వెళ్లగా నెమలి కనిపించటంతో పోలీసులకు అప్పగించినట్లు రైతులు తెలిపారు. ఎస్‌ఐ నెమలిని అటవీ అధికారులకు స్వాధీనం చేశారు. హెడ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



నెమలిని అప్పగిస్తున్న రైతు

సేవలకు సత్కారం



కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్‌ఐ

ఎమ్మిగనూరు టౌన్: పోలీస్ శాఖలో వివిధ కేసులను ఛేదించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన రూరల్ ఎస్‌ఐ వేణుగోపాల్‌కు ప్రశంసా పత్రం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నాడు. ఇటీవల నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణం కేసును ఛేదించడంలో, ఇతర కేసుల్లోను ఎస్‌ఐ వేణుగోపాల్ కీలకపాత్ర పోషించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ తనకు ప్రశంసా పత్రం అందుకోవటం సంతోషకరమని, భవిష్యత్తులోను మరింత నిబద్ధతగా పనిచేసేందుకు కృషి చేస్తానన్నారు.

ఫారంపాండ్స్ లక్ష్యం చేరుకోలేని అధికారులు

పొలాల్లో భూగర్భ జలాలు అడుగంట కూడదని ప్రభుత్వం ఫారంపాండ్స్(నీటి కుంటలు) ప్రవేశపెట్టింది. ఉపాధి హామీ కింద అధికారులకు లక్ష్యాన్ని నిర్ణయించింది. అయితే గోనెగొండ్ల మండలంలో 1360 కుంటలు తవ్వాల్సి ఉండగా కేవలం 80మాత్రమే తవ్వారు. దీంతో ఉన్నతాధికారులు టెక్నికల్ అసిస్టెంట్‌ను సస్పెండ్‌చేసి, ఏపీకు షోకాజ్, ఎంపీడీవోకు మెమో జారీ చేశారు.

- కొరడా ఝుళిపించిన ఉన్నతాధికారులు
- టీఏ సస్పెన్షన్, ఏపీఓకు షోకాజ్, ఎంపీడీఓకు మెమో

గోనెగండ్ల: రైతు సంక్షేమం కోసం భూ గర్భ జలాలు అడుగంటిపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫారంపాండ్స్, పంట సంజీవని పథకం అమలు చేస్తోంది. అయితే గోనెగండ్ల మండలంలో అధికారుల జాప్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. దీంతో ఆగ్రహించిన జిల్లా అధికారులు అలక్ష్యంగా పనిచేసిన అధికారులపై కొరడా ఝుళిపించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ సువర్ణలతను సస్పెండ్ చేశారు. ఏపీవోకు షోకాజ్ నోటీసులు, ఎంపీడీవోకు మెమో జారీ చేశారు. మండలానికి ప్రభుత్వం 1360 ఫారంపాండ్స్ తవ్వాలని నిర్దేశించింది. ఏప్రిల్ నుంచి మూడు మాసాల్లోపు 900 కుంటలను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు చేరుకోలేకపోయారు. అయితే పంట కుంటలు తవ్వుకోవడానికి కొందరు రైతులు ముందుకు రాలేదని తెలిసింది. పొలంలో దాదాపు పది సెంట్ల స్థలం కుంట ఏర్పాటుకు పోతుండటంతో తమకు వద్దని రైతులు నిరాకరిస్తున్నారు. దీంతో అది అధికారులకు తలనొప్పిగా మారి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం చేరుకోలేకపోయారు. ఎనిమిది మాసాల్లో కేవలం 188 కుంటలను మాత్రమే తవ్వారు. రైతులకు అవగాహన కల్పిస్తే వారు ఫారంపాండ్స్ తవ్వుకోవడానికి ముందుకు వచ్చే అవకాశముంది. మండల అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వైభవంగా శ్రీ కృష్ణ జయంతి వేడుకలు

ఎమ్మిగనూరు: పట్టణంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక అన్నమయ్య సర్కిల్‌లో వెలసిన శ్రీ వెంకటసాయి ఆలయం నుంచి భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వ్రతంలో శ్రీ కృష్ణుడి ప్రతిమను ఉంచి పట్టణ వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా యువకులు గీతాలను ఆలపిస్తూ రథం ముందు వేసిన కోలాటాలు అకట్టు కున్నాయి. గాంధీనగర్‌లో చిన్నారి కృష్ణుడి వేషధారణలో అలరించింది.


కృష్ణుడి వేషధారణలో చిన్నారి ➤

త్రివర్ణ పతాక రెపరెపలు

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా వందనం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఎమ్మిగనూరు టౌన్/రూరల్/ గోనెగండ్ల/నందవరం :

ఏ దేశమేగినా..ఎందుకాలిడినా.. ఏ పీఠమెక్కినా.. ఎవ్వరెదురైనా పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవం..

ఈ దేశభక్తి గీతం చిన్నప్పటినుంచీ మనకు ఎరుకే.. 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళశారం ఎమ్మిగనూరు నియోజకర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, వివిధ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. స్థానిక వెంకటాపురం కాలనీలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ప్రభుత్వ ఆసు పత్రిలో సూపరింటెండెంట్ బాలయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. వేణువిద్యాల యంలో కరస్పాడెంట్ యుయు ఉరుకుందు, నారాయణ పాఠశాలలో ఎజీఎం రమణారెడ్డి, రవీంద్రభారతిలో ప్రిన్సిపాల్ అల్తాఫ్, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కరస్పా డెంట్ శ్రీదేవి, హెచ్‌ఎం భాస్కర్ శర్మలు జెండాను ఎగరవేశారు. రావూస్ డిగ్రీ కళాశాల, దీక్ష జూనియర్ కళాశాల, వైష్ణవి డిగ్రీ, జూనియర్ కళాశాల, కస్తూరి పాఠశాలలో ప్రముఖులు జెండా వందనంలో పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్..

గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కార్యాలయంలో ఎంపీడీవో రమణమూర్తి, రెవెన్యూ కార్యాలయంలో డీటీ లక్ష్మణ్‌దాసు, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ జమ్మన్న, ఐసీడీఎస్‌లో వై.లక్ష్మి, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రసాద్, లతో పాటు మండల పరిధిలోని బనవాసి ఏపీఆర్ జేసీలో ప్రిన్సిపల్ శ్రీనివాసగుప్త, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ షాజిదాబేగం, జవహర్ నవోదయ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.ఎన్. ప్రకాష్, కిష్టయ్య, కడివెళ్ల మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పద్మావతి జెండాను ఎగురవేశారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీపీఐ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ మునిస్వామి గౌడ్, ఐకేపీ కార్యాలయంలో సీసీ లలితరాణిలు జెండాను ఆవిష్కరించారు. ఏపీఎం చంద్రశేఖర్, నరసప్ప, ఇక్బాల్, ఆర్ఐ రామయ్య, వీఆర్వో గురురాజారావు, ఐకేపీ సిబ్బంది సరస్వతి, పాఠశాల, కళాశాలల సిబ్బంది ఏటీపీ శ్రీదేవి, సావిత్రి, శారద, అయ్యప్ప, సత్యవతి, ఖాన్, అబ్దుల్, విజయలక్ష్మి, ప్రభావతి, జహీర్, చంద్రశేఖరన్, శ్రీనివాసులు, బాలాజినాయక్, శ్రీనివాసరావు, బసవరాజు, రామారావ్ పాల్గొన్నారు.


పెద్దనేలటూరులో జెండా వందనంలో పాల్గొన్న విద్యార్థినులు


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రమణమూర్తి


వేణు విద్యాలయంలో..

గోనెగండ్లలో..

మండల కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సరిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ కృష్ణమూర్తి, హెచ్. కైరవాడి, గోనెగండ్ల, సహకార బ్యాంకుల దగ్గర సీఈవోలు గోపాల్‌రెడ్డి, ఇసాక్ సాహెబ్‌లు జెండాను ఎగరవేశారు. పెద్దనేలటూరు గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఎర్రబాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. తిప్పనూరు గ్రామంలో రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1-5వ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రమోద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎంపీపీ నసురుద్దీన్, కోఅప్షన్ సభ్యులు బందెనవాజ్, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణ మ్మ, దరగల మాబు, తిరుపతయ్య, నూర్‌అహ్మద్, మందకల్లు, జంగం శంకరయ్య, ఆగ్రహారం పంచాయతీ కార్యదర్శి వెంక టేశ్వర్లు, సర్పంచ్ యశోదమ్మ పాల్గొన్నారు.

నందవరంలో..

రెవెన్యూ కార్యాలయంలో డీటీ రాఘవేంద్ర, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ జగన్‌మోహన్ యాదవ్, పశువైద్య శాఖలో డాక్టర్ హేమంత్, ఏవో శ్రీనివాసులు, పీహెచ్‌సీలో నిర్మల, ముగతి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రంగనాయకులు, నాగలదిన్నె పంచాయతీ కార్యాలయంలో అయ్యపురెడ్డి జెండా ఆవిష్కరించారు. లక్ష్మన్న, గోవ్వల జయరాముడు, దీప, ఎస్తే రాణి, సుధారాణి, పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

ఎమ్మిగనూరు: నియోజకవర్గంలో వాడవాడలా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విద్యార్థులు, యువకులు జరుపుకున్నారు. కోర్టులో జడ్జి వాసుదేవ్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సీఐ ప్రసాద్, పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ హరిప్రసాద్, జూనియర్ కళాశాల, జెడ్పి బాలికోన్నత పాఠశాల, బాలికల కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నలంద, వైష్ణవి జూనియర్, హైస్కూల్, బీఈడీ, డీఎడ్, ఉషోదయ, మదర్ థెరిస్సా, జీఎంఆర్, మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్ల, నిర్వాహకులు జెండాను ఎగరవేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. స్థానిక లైట్ వెహికల్స్ అసోసియేషన్, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, కార్పెంటర్ల అసోసియేషన్ దగ్గర మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డిలు జెండాను ఎగరవేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.


మాచాని సోమప్ప హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన


జెండా ఎగురవేస్తున్న టీడీపీ నాయకుడు తిక్కారెడ్డి

పోలీస్ స్టేషన్‌లో నెమలి అప్పగింత

నందవరం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జగన్మోహన్‌కు మంగళవారం రైతులు నెమలిని అప్పగించారు. పొలాల్లో మందు పిచికారి కోసం వెళ్లగా నెమలి కనిపించటంతో పోలీసులకు అప్పగించినట్లు రైతులు తెలిపారు. ఎస్‌ఐ నెమలిని అటవీ అధికారులకు స్వాధీనం చేశారు. హెడ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.


నెమలిని అప్పగిస్తున్న రైతు

సేవలకు సత్కారం


కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్‌ఐ

ఎమ్మిగనూరు టౌన్:పోలీస్ శాఖలో వివిధ కేసులను ఛేదించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన రూరల్ ఎస్‌ఐ వేణుగోపాల్‌కు ప్రశంసా పత్రం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నాడు. ఇటీవల నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణం కేసును ఛేదించడంలో, ఇతర కేసుల్లోను ఎస్‌ఐ వేణుగోపాల్ కీలకపాత్ర పోషించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ తనకు ప్రశంసా పత్రం అందుకోవటం సంతోషకరమని, భవిష్యత్తులోను మరింత నిబద్ధతగా పనిచేసేందుకు కృషి చేస్తానన్నారు.

ఫారంపాండ్స్ లక్ష్యం చేరుకోలేని అధికారులు

పొలాల్లో భూగర్భ జలాలు అడుగంట కూడదని ప్రభుత్వం ఫారంపాండ్స్(నీటి కుంటలు) ప్రవేశపెట్టింది. ఉపాధి హామీ కింద అధికారులకు లక్ష్యాన్ని నిర్ణయించింది. అయితే గోనెగొండ్ల మండలంలో 1360 కుంటలు తవ్వాల్సి ఉండగా కేవలం 80మాత్రమే తవ్వారు. దీంతో ఉన్నతాధికారులు టెక్నికల్ అసిస్టెంట్‌ను సస్పెండ్‌చేసి, ఏపీకు షోకాజ్, ఎంపీడీవోకు మెమో జారీ చేశారు.

- కొరడా ఝుళిపించిన ఉన్నతాధికారులు
- టీఏ సస్పెన్షన్, ఏపీఓకు షోకాజ్, ఎంపీడీఓకు మెమో

గోనెగండ్ల: రైతు సంక్షేమం కోసం భూ గర్భ జలాలు అడుగంటిపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫారంపాండ్స్, పంట సంజీవని పథకం అమలు చేస్తోంది. అయితే గోనెగండ్ల మండలంలో అధికారుల జాప్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. దీంతో ఆగ్రహించిన జిల్లా అధికారులు అలక్ష్యంగా పనిచేసిన అధికారులపై కొరఢా ఝుళిపించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ సువర్ణలతను సస్పెండ్ చేశారు. ఎపీవోకు షోకాజ్ నోటీసులు, ఎంపీడీవోకు మెమో జారీ చేశారు. మండలానికి ప్రభుత్వం 1360 ఫారంపాండ్స్ తవ్వాలని నిర్దేశించింది. ఏప్రిల్ నుంచి మూడు మాసాల్లోపు 900 కుంటలను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు చేరుకోలేకపోయారు. అయితే పంట కుంటలు తవ్వుకోవడానికి కొందరు రైతులు ముందుకు రాలేదని తెలిసింది. పొలంలో దాదాపు పది సెంట్ల స్థలం కుంట ఏర్పాటుకు పోతుండటంతో తమకు వద్దని రైతులు నిరాకరిస్తున్నారు. దీంతో అది అధికారులకు తలనొప్పిగా మారి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం చేరుకోలేకపోయారు. ఎనిమిది మాసాల్లో కేవలం 188 కుంటలను మాత్రమే తవ్వారు. రైతులకు అవగాహన కల్పిస్తే వారు ఫారంపాండ్స్ తవ్వుకోవడానికి ముందుకు వచ్చే అవకాశముంది. మండల అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు